జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 22 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 167 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:38 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### భారత్‌తో వాణిజ్య సంబంధాలు మెరుగుపర్చుకోవాలి

**అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ**

న్యూఢిల్లీ, ఆగస్టు21(ప్రజాజ్యోతి): భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఇండియాను స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు. న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన

మిగతా1 2లో..

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

**చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా**

న్యూఢిల్లీ, ఆగస్టు21(ప్రజాజ్యోతి): ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు2025 ఎట్టకేలకు పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల

మిగతా 2లో..

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

## నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే




న్యూఢిల్లీ,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు

మిగతా 2లో..

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

- విదేశాంగ మంత్రి జైశంకర్
- రష్యా కంపెనీలకు ఆహ్వానం
- ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించే యత్నం
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై జైశంకర్



న్యూఢిల్లీ, ఆగస్టు21(ప్రజాజ్యోతి): భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు

మిగతా 12లో..

# నోటీసులు ఇచ్చారా లేదా..?

## కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు
## విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్
## ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?
## చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు



**మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు.**

హైదరాబాద్,ఆగస్టు21(ప్రజాజ్యోతి): రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా

మిగతా 2లో..

# లిపులేఖ్ ప్రాంతంపై నేపాల్ అభ్యంతరం



**ఇది తమ భూభాగమంటూ కొత్త వాదన**
**తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ**

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం తెలపడంతో పాటు, ఇది తమ భూభాగమంటూ కొత్త వాదనను తెరపైకి తెచ్చింది. అయితే భారత విదేశాంగ శాఖ దీనిని తిప్పికొట్టింది. ఈ వాదనలో నిజలం లేదని తెలిపింది. భారత్- చైనాల మధ్య వివాదాలు పరిష్కరించుకునే దిశగా ఇరుదేశాలు అడుగులు వేస్తున్న క్రమంలో లిపులేఖ్ ప్రాంతం మీదుగా వాణిజ్య సరిహద్దులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. దీనిపై నేపాల్ అభ్యంతరం తెలిపింది. కాగా, భారత విదేశాంగ శాఖ దీనిపై స్పందిస్తూ ఈవిషయంలో నేపాల్ వాదనలు అసమగ్రంగా ఉన్నాయని స్పష్టంచేసింది. మహాకాళి నదికి తూర్పున ఉన్న లింపియాధుర, లిపులేఖ్, కాలాపాణిలు తమ దేశంలో భాగమని నేపాల్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి

మిగతా 2లో..

## జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

**గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ**

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): తెలంగాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టులో మరోసారి చుక్కెదురైంది. జిహెచ్ఎంసి పరిధిలో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఎంపిలు, ఎంఎల్ఎలు, జర్నలిస్టు తదితర సొసైటీల తరఫున ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రా సహా మొత్తం 8 మంది వాదించారు. 2008లో కేటాయింపులు జరిపి నిర్మాణాలు కూడా చేపట్టారని ఇప్పుడు వేరే చోటు-కు వెళ్లలేరంటూ వాదించారు. కరుణ, దయతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనాన్ని కోరారు. రూ.8 నుంచి

మిగతా 12లో..

# పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా

## బీహార్ సర్ వ్యవహారంతో చర్చలకు మంగళం
## విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం



న్యూఢిల్లీ,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నెలరోజుల ఈ సమావేశాలు ఆరంభం నుంచి కీలకమైన చర్చలకు వీల్లేకుండా, అత్యంత కీలకమైన ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా ముగిశాయి. సెషన్ జులై 21న ఆరంభం అయింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సంబంధిత ఓటర్ల జాబితా సవరణల (సర్) అంశం ఆది నుంచి అంతం వరకూ వివాదాస్పదం అయింది. ఈ సర్ పక్రియ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లచోరీ జరిగిందని, దీనిపై ముందుగా చర్చ జరగాల్సిందే నని కాంగ్రెస్ సారథ్యంలో ఆప్ మినహా ఇతర పార్టీలు ఒక్కటిగా నిలిచి పట్టుపట్టాయి. అయితే ఎన్నికల సంఘం వ్యవస్థాగత అంశం. పైగా దీనిపై విచారణ ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ప్రస్తావన కుదరదని ప్రభుత్వం

మిగతా 12లో..

## మేడారంలో 40కోట్లతో స్మృతివనం

**మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియ చేశారు. గురువారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతరకు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర

మిగతా 12లో..

## ఫ్రస్టేషన్‌లో కేటీఆర్
# పిచ్చి మాటలు

## ఇంట్లో పంచాయితీని బయట చూపిస్తున్నారు
## కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ఫైర్



బెల్లంపల్లి, ఆగస్టు21(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్-బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కృత్రిమ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. యూరియా ఇచ్చేది రాష్ట్రమా? కేంద్రమా? కేటీఆర్ చెప్పాలన్నారు. యూరియా ఎవరిస్తారో వారికే మద్దతు అంటే అర్థం ఏంటి? అని కేటీఆర్‌ను వారు ప్రశ్నించారు.

## మూసీ సుందరీకరణ పేరుతో
# దోపిడీ



## మరోమారు రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు మండిపడ్డారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు- చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు గత ప్రభుత్వం తీసుకొచ్చిందన్న ఆయన.. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ. 1,100 కోట్లతో ఆమోదం తెలిపినట్టు- గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు- తెలిపారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు- ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. మూసీ అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ. 16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ. 1.50లక్షల కోట్లకు పెంచి దోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు.

## ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం

**అకౌంట్స్, ప్రమాణాల పరిశీలనకు ఆదేశం**

హైదరాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు- ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఫీజులు నిర్ధరించాలని నిర్ణయించింది. ఈమేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో

మిగతా 12లో..



## నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

**రెండు రాష్ట్రాల్లో 18వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం**

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించ నున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే

మిగతా 12లో..

# సంపాదకీయం

## బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా ?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

మొదటిపేజీ తరువాయి..

సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ– ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్‌డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్‌ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్‌ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు– ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు– తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## భారత్‌తో వాణిజ్య సంబంధాలు మెరుగుపర్చుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో నిక్కీ



హేలీ వ్యాఖ్యలకు ప్రాధానత్య సంతరించుకున్నది. విదేశాంగ విధానంలో ట్రంప్ సర్కారు కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు. చైనాను అధిగమించే ఉద్దేశంలో.. భారత్‌తో వాణిజ్య రిలేషన్‌ను దెబ్బతీసుకోవద్దు అని ఆమె సూచించారు. రష్యా నుంచి ఇంధనం ఎగుమతి చేసుకుంటుందన్న ఆరోపణపై భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే. భారత్‌తో వాణిజ్య బంధానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆ దేశంతో సంబంధాలను పెంచుకోవాలని ఆమె తెలిపారు. ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని ఢీకొడుతున్న భారత్‌పై ఆంక్షలు విధించడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆమె అన్నారు. చైనాతో వాణిజ్య బంధాన్ని తెంపుకున్న సమయంలో.. అమెరికాకు ఇండియా కీలకం అవుతుందని హేలీ పేర్కొన్నారు.

# నోటీసులు ఇచ్చారా లేదా..?

మొదటిపేజీ తరువాయి..

సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్టుకి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్‌లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినెట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు.



అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

## లైన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

మొదటిపేజీ తరువాయి..

మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు. విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

# లిపులేఖ్ ప్రాంతంపై నేపాల్ అభ్యంతరం

మొదటిపేజీ తరువాయి..

లోక్ బహదూర్ ఛెత్రి పేర్కొన్నారు. తమ మ్యాప్‌లోను ఇదే స్పష్టమవుతుందని వాదించారు. ఇప్పటికే ఈవిషయాన్ని చైనా ప్రభుత్వానికి కూడా తెలియజేశామన్నారు. భారత్– నేపాల్‌ల మధ్య ఉన్న సరిహద్దు సమస్యను దౌత్యపరమైన చర్చలతో పరిష్కరించుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నేపాల్ వాదనలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి జైశ్వాల్ తీవ్రంగా స్పందించారు. 'లిపులేఖ్ ద్వారా భారత్– చైనాల మధ్య సరిహద్దు వాణిజ్యం తిరిగి ప్రారంభించడంపై నేపాల్ అభ్యంతరం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈవిషయంలో మా వైఖరి స్థిరంగా, చాలా స్పష్టంగా ఉంది. లిపులేఖ్ ద్వారా మా వాణిజ్యం 1954లో ప్రారంభమై.. కొన్ని దశాబ్దాల పాటు– సాగింది. ఆ తర్వాత పలు కారణాల వల్ల ఇటీ–వల దానికి అంతరాయం కలిగింది. ఇప్పుడు తిరిగి దాన్ని ప్రారంభించాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి' అని పేర్కొన్నారు. నేపాల్ ప్రాదేశిక వాదనలను సమర్థించలేమన్నారు. దాని వాదనలపై ఎలాంటి చరిత్రాత్మక ఆధారాలు లేవన్నారు. కృత్రిమంగా చేపట్టిన సరిహద్దు మార్పులను తాము అంగీకరించబోమని ఉద్ఘాటించారు. ఈ సమస్యను దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు.

వివాదాల పరిష్కారం కోసం చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో భేటీ– అయ్యారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపారు. అనంతరం లిపులేఖ్, షిప్కి లా, నాథు లా మార్గాల ద్వారా వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించాలని, ఇందుకు ఇరుదేశాలు అంగీకరించాయంటూ ఓ ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. లిపులేఖ్, కాలాపానీ, లింపుయాదురా ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటూ నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. నాటి కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం దీనిపై తీర్మానం చేయడంతో పాటు–.. పార్లమెంటులో ఆమోదముద్ర కూడా వేసింది. అయితే భారత్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. నేపాల్ వాటిని బేఖాతరు చేసింది.



## సింహం సింగిల్‌గానే వస్తుంది

### మా పోటీ డీఎంకెతోనే

### బిజెపి తమిళనాడుకు చేసిందేమీ లేదు

### మధురై సభలో నటుడు విజయ్ సింహగర్జన

చెన్నై,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): ఒక్కడినే వస్తా.. ఒక్కడినే పోరాడతా.. అడవిలో నక్కలు, తోడేళ్లు, జంతువులు ఎన్నో ఉంటాయి.. కానీ సింహం ఒంటరిగా ఉంటుంది.. ఒంటరిగా పోరాడుతుంది.. ఇది.. నటుడు, తమిళగ వెట్రి కజగం (టీ–వీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్ భారీ బహిరంగ సభలో ఉగ్రూతలూగించిన డైలాగ్. పార్టీ ఏర్పాటు–



చేసిన తర్వాత పెట్టిన రెండో మహానాడులో విజయ్ స్పీచ్ కు సభ దద్ధరిల్లిపోయింది. వచ్చే ఎన్నికల్లో ఏదో చేసేలా ఉన్నాడు.. అనుకునేలా గురువారం ఏర్పాటు– చేసిన భారీ బహిరంగ సభ సాగింది.

తమిళగ వెట్రి కజగం పార్టీ రెండో మహానాడు తమిళనాడు మధురై జిల్లాలో లక్షలాది జనసందోహం నడుమ జరిగింది. ఈ సభకు దాదాపు 4 లక్షల మంది అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ చేసిన స్టేట్ మెంట్స్ తమిళ రాజకీయాల్లో హీట్ పుట్టిస్తున్నాయి. తమకు బీజేపీ, డీఎంకే రెండూ శత్రువులేనని స్పంష్టం చేశారు విజయ్. బీజేపీ ఐడియాలజీ పరంగా శత్రువైతే.. డీఎంకే రాజకీయ శత్రువు అని అన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే వస్తానని.. పొత్తు కోసం ప్రయత్నించే వారికి క్లారిటీ– ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పోటీ– డీఎంకేతోనేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో తను ఏ నియోజకవర్గం నుంచి పోటీ– చేస్తారో ముందే ప్రకటించారు విజయ్. మధురై ఈస్ట్ అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగనున్నట్లు– అనౌన్స్ చేశారు. మధురై జిల్లాలో ఉన్న పది స్థానాల్లో ఎక్కణ్నుంచైనా పోటీ– చేస్తానని.. టీ–వీకే క్యాడర్ మిగతా 234 నియోజకవర్గాల్లో పోటీ– చేయాలని.. టీ–వీకే కు ఓటు– వేస్తే అది తనకు ఓటేసినట్లేనని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. డీఎంకే అధ్యక్షులు, సీఎం స్టాలిన్ పై విజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడు ప్రజలను స్టాలిన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి మహిళలను, ప్రభుత్వ ఉద్యోగులను, ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. 2026 ఎన్నికల్లో డీఎంకేను గద్దె దించాలని కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ, బీజేపీలపై విజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమిళనాడు ప్రజల అవసరాలను, కష్టాలను అర్థం చేసుకోవడంలో బీజేపీ విఫలమైందని అన్నారు. మరోవైపు ఏఐఏడీఎంకే పార్టీ ప్రస్తుత నాయకత్వం కారణంగా కేడర్ అసంతృప్తితో ఉందని మండిపడ్డారు. బీజేపీ కనుసన్నల్లో పార్టీని నడుపుతండటంతో కేడర్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఎంజీ రామచంద్రన్ ఏర్పాటు– చేసిన పార్టీ పరిస్థితి ఇలా కావడానికి కారణం ఆ పార్టీ నేతల అసమర్థతేనని విమర్శించారు. టీ–వీకే ప్రాధాన్యతలేంటో చెప్పారు ఆ పార్టీ అధ్యక్షులు విజయ్. మహిళలు, బాలికలు, వృద్ధుల క్షేమమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. యువకులు, రైతులు, కూలీలు, మత్స్యకారులు, వయోవృద్ధులు.. ఇలా అందరి సంక్షేమం కోసం తాము అధికారంలోకి వస్తామని చెప్పారు.

# తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

### కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా

### సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ

హైదరాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి):సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీ–వీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ–వీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీ–ఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు– అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ–బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు– మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ–బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను లేఖ రూపంలో తెలియజేశాను. తన తండ్రిగారైన కేసీఆర్ కి తాను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. తాను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ గారికి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి తనపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని తాను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్షగట్టారు. ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎళ్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటాననని మాట ఇస్తున్నానని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

### తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చి పోయావా

### యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదా

### కెటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి):తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు– కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు–ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచంలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ– కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం..

ప్రజాజ్యోతి



## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఐటీడీఏపీవో





**జన్నారం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలను గురువారం నాడు ఉట్నూర్ ఐటిడిఏ పిఓ కుష్బూ గుప్త ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు, కిచెన్, తోపాటు ఆర్వో వాటర్ ప్లాంట్ తనిఖీ చేశారు, క్లాస్ రూమ్‌లో విద్యార్థులతో ముచ్చటించారు.

విద్యార్థులకు ఉన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాల లో పలు సమస్యలను గుర్తించారు, ఇన్చార్జి వార్డెన్ గణేష్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్లో ఫ్యాన్లు ఆర్ఓ ప్లాంట్ ఇతర సమస్యలన్నీ సాయంత్రం కల్లా పరిష్కరించాలని అక్కడే ఉన్న డిటిడిఓ జనార్దన్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పిఓ కుష్బూ గుప్తా మాట్లాడుతూ స్కూల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందడం లేదని, స్కూల్లో ఫ్యాన్లు, ఆర్ఓ ప్లాంట్ పనిచేయడం లేదనీ గుర్తించామన్నారు. రెండు రోజుల్లో ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని డిటిడిఓకు ఆదేశించామన్నారు. విద్యార్థులకు ఇకనుండి మెనూ ప్రకారం తప్పకుండా భోజనం అందివ్వాలని లేదంటే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కష్టజీవుల రైతన్నలకు కన్నీళ్లే మిగిలే...!

**– నీట మునిగి పాడైపోయిన మూడెకరాల పత్తిపంట**

**– ఆదుకోవాలని బాధిత రైతు : తిరుపతి ఆవేదన**







**ఆసిఫాబాద్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** ఆరుగాలం అష్ట కష్టాలు, నష్టకష్టాలు అనుభవించి, సొంత ఖర్చులతో అప్పోసప్పో జేసి చెమటలు, రక్తాన్ని నేలపై చిందించిన మూగ జీవులు నందీశ్వరులనే నమ్ముకుని జీవిస్తున్న కష్టజీవుల రైతన్నలకు చివరికి కన్నీళ్లే మిగులు తున్నాయని, ఆ గుండెలు బరువెక్కుతున్నాయి. బతుకు బారమవుతుందని, బాధపడుతున్నాయి. ప్రతి ఏటా ఏదో ఒక గండమని గుండెలు బరువెక్కి బతకాలంటే బుక్కెడు బువ్వ పెట్టె కన్నకొడుల్లా పెట్టుకుని, పెంచుకున్నా..పంటలు చెయ్ జారు తుంటే.. కన్నీళ్లే మిగిలియై అంటూ, ఆ గుండెలు రోధిస్తున్నాయి. ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మూడెకరాల పత్తి పంట నీట మునిగి పాడైపోయిందని, వాంకిడి మండలంలోని జైత్పూర్ బోర్ద గ్రామానికి చెందిన రైతు జాబోరే తిరుపతి ఆవేదన వ్యక్తంచేశాడు. మూడెకరాల వరకు పంట నష్టం వాటిల్లిందని, వాపోయాడు, ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు. పంటనష్టం విలువ దాదాపు లక్ష, రూ.వరకు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతు తిరుపతి మాట్లాడుతూ.. కొమురంభీం అడ ప్రాజెక్టు ఏడు గేట్లు ఎత్తేవేయడంతో వాగులోకి బారి వరద నీరు చొచ్చుకుని తన మూడెకరాల పత్తి పంట నీట మునిగి పాడైపోయిందని, ఆరోపించాడు. ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**అడా ప్రాజెక్టు నీటి ప్రవాహంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి:సిపిఎం,కలెక్టర్ కి వినతి**

వాంకిడి మండలం జైత్పూర్ బోర్ద గ్రామంలో సుమారుగా 10 మంది రైతులకు 30 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని, అడ ప్రాజెక్టు నీటి ప్రవాహంతో జరిగిందని, జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టు ఏడు గేట్లు ఎత్తడంతో వాగు ద్వారా పత్తి చేనులోకి నీరు చొచ్చుకుని చేరడంతో పంట మొత్తం నీట మునగడంతో రైతులకి అపార నష్టం జరిగిందని, వాపోయారు. పంట నష్టానికి సుమారుగా ఎకరాకి 50వేల రూ. నష్ట పరిహారం బాధిత రైతులకు ఇవ్వాలని గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం జిల్లా కమిటీగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకి వినతి పత్రం అందజేశారు. సానుకూడా స్పందించిన కలెక్టర్ వ్యవసాయ అధికారులను పంపించి నీట మునిగిన పంటచేళ్లను పరిశీలించి నష్టపోయిన వారికి పరిహారం అందించేలా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని బాధిత రైతులకు బరోసాన్ని ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దినకర్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కార్తీక్, టీకానంద్.తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అంజిరెడ్డికి స్వాగతం పలికిన తాండూరు మండల బిజెపి నాయకులు...



**తాండూర్ 21 (ప్రజా జ్యోతి) :** గత మూడు రోజులుగా పోడు భూముల సమస్య పరిష్కారం కోసం,జీవో నంబర్ 49 శాశ్వతంగా రద్దు చేయాలని నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కి సంఘీభావం తెలిపేందుకు విచ్చేస్తున్న ఎమ్మెల్సీ శ్రీ అంజి రెడ్డి ని ఈరోజు మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని ఐబి వద్ద బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ,జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,జిల్లా కార్యదర్శి గోవర్ధన్,జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్,జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,మండల ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీనివాస్, మండల కోశాధికారి రాచర్ల సురేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్,సీనియర్ నాయకులు అజ్మీర శ్రీనివాస్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అరికెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఖానాపూర్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధితో పాటు, రోడ్ల విస్తరణకు అధిక నిధులు ఇవ్వాలి

### మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధితోపాటు రోడ్ల విస్తరణకు అధిక నిధులు ఇవ్వాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ హైదరాబాదులో రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి గురువారం వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా మంత్రితొ చర్చిస్తూ స్ట్రెంతే నింగ్ (బలోపేతం)కోసం కాకుండా రోడ్ల విస్తరణ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ఖానాపూర్ దిలావర్పూర్ మీదుగా బెల్లాల్, ఖానాపూర్ పట్టణ గాంధీనగర్ మీదుగా తర్లపాడు, ఉట్నూర్ మీదుగా గుడిహత్నూర్, ఉట్నూర్ హస్నాపూర్ నార్నూర్ చౌరస్తా, కలమడుగు జన్నారం, జన్నారంలకు కేటాయించాలని వివరించారు. అలాగే జన్నారం కవ్వల రోడ్లను విస్తరణ చేయాలని వివరించారు దీనికి వెంటనే మంత్రి స్పందించి ప్రిన్సిపాల్ సెక్రటరీ వికాస్ రాజ్ ను హ్యామ్ ప్రాజెక్ట్‌లో పెట్టాలని ఆదేశించారు. పైన పేర్కొన్న రోడ్లు అన్ని హ్యామ్ ప్రాజెక్ట్‌లో బలోపేతంచేయాలని మంజూరు ఇచ్చారు కానీ వెడల్పు చేయాలని నిర్ణయం తీసుకోలేదని అందుకని ఆ రోడ్లను బలోపేతం కాదు వెడల్పు చేయని పూర్తిచేయాలని వివరించినట్లు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలిపారు ఈ రోడ్లలో అనునిత్యం అధిక వాహనాలతో పాటు ప్రజలతో రద్దీగా ఉంటుందని తెలిపారు. ఈ రోడ్ల గుండా ప్రజలు కాలినడకన వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రోడ్లను విస్తరించాలని గ్రామస్తులు పలుమార్లు విన్నవిస్తున్నారని అన్నారు. రోడ్లను వెడల్పు చేయడం అనివార్యమని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వెంటనే రోడ్డు వెడల్పు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు నియోజకవర్గంలోని పలు అంశాల అభివృద్ధిపై చర్చించినట్లు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలిపారు.

# శాంతి కమిటీ సమావేశంలో ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

### జిల్లా ఏఎస్పీ రాజేష్ మీనా వెల్లడి



**ఖానాపూర్ ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ ప్రాంతంలో త్వరలో జరగనున్న వినాయక చవితి గణేష్ నవరాత్రులు మత సామరస్యాన్ని కాపాడుతూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఏఎస్పి రాజేష్ మీనా అన్నారు గురువారం ఖానాపూర్ పట్టణంలో స్థానిక సిఐ సిహెచ్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 గణేష్ మండపాలకు సంబంధించిన నిర్వాహకుల సూచనలను ఇబ్బందులను సంబంధిత లోకల్ బాడీ మున్సిపల్, రెవెన్యూ ఎలక్ట్రిసిటీ శాఖలు పర్యవేక్షించి పనులకు పూనుకుంటారని అన్నారు అయితే ఇతర మతాలను కించపరిచే విధంగా పాటలు నినాదాలను అధిక డిజె సౌండ్లను పెట్టరాదని ఏ ఎస్ పి అన్నారు జిల్లాలోని నిర్మల్ బైంసా పట్టణాలతో పాటు ఖానాపూర్లకు ఒకే విధమైన నిబంధనలు ఉంటాయని స్పష్టం చేశారు ఖానాపూర్ పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించిన విధంగానే మున్సిపల్ శాఖ తరపున పనులు చేస్తామని కమిషనర్ సుందర్ సింగ్ విద్యుత్ సమస్యలను ఇప్పటినుండే సమీక్షించి ప్రమాదాలు తలెత్తకుండా ఇబ్బందులు చూస్తామని ఏఈ రామ్ సింగ్ తెలుపుతూ అధికారికంగా మండపాలకు విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలన్నారు శాంతియుతంగా గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఎంపీడీవో చిక్కియాల రత్నాకర్ రావు తాసిల్దార్ సుజాతలు కోరుతూ ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో పాటు తమ వంతు బాధ్యతలు నిర్వహిస్తామని సమావేశంలో అన్నారు గణేష్ నవరాత్రుల్లో మద్యం షాపులతో పాటు ఆయా వాడల్లో గల బెల్ట్ షాపులను నివారించాలని నిమజ్జనంలో యువత జోష్ కు ఆటంకం కలగకుండా శాంతిభద్రతలకు భంగం కలగకుండా పోలీస్ శాఖ మెలగాలని హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్రరాజం సురేష్ కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణంలోని శ్రీరామ్ నగర్ సాయి నగర్ శాంతినగర్ గాంధీనగర్ సుభాష్ నగర్ విద్యానగర్ పద్మావతి నగర్ ఇంద్రనగర్ మండపాల నిర్వాహకులతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికని దయానంద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం వీడీసీ అధ్యక్షులు బిసి రాజన్న ఫైర్ ఆఫీసర్ తో పాటు పలువురు సర్కిల్లొని సబ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాడు వెల వెల ...నేడు కళకళ





- మంచిర్యాలలో ఉప్పొంగుతున్న గోదావరి నది
- గోదావరి ఒడ్డు వరకు పెరిగిన నీటి మట్టం
- మునిగిన స్నాన ఘట్టాలు, సమ్మక్క సారలమ్మ గద్దెలు
- సందర్శకులు, భక్తులతో గోదావరి నది వద్ద సందడి

**మంచిర్యాల, 21, ఆగస్ట్, (ప్రజా జ్యోతి) :** ఒక వైపు భారీ వర్షాల నీరు, మరో వైపు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుంచి లక్షల క్యూసెక్కుల వరద నీటిని గోదావరిలోకి విడిచి పెట్టడంతో ఆ నీరు కడెం ప్రాజెక్ట్ కు చేరి అక్కడి నుంచి ఆ నీరు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కు చేరడంతో ఇక్కడి గేట్లు ఎత్తివేసి కిందికి నీరును వదలడంతో ఈ నీరు కూడా మొత్తం మంచిర్యాల గోదావరి నదిలోకి వచ్చి చేరింది . ఇంకా చేరుతున్నది . దాంతో మంచిర్యాల గోదావరి నది ప్రాంతం నిండు కుండలా మారింది . గోదావరి ఒడ్డు వరకు పెరిగిన నీటి మట్టం పెరిగి మంచిర్యాలలో గోదావరి నది ఉప్పొంగుతున్నది. భారీగా లక్షల గోదావరి నదిలోకి క్యూసెక్కుల వరద నీటిని వస్తుండటంతో గోదావరి నదికి రెండు వైపుల ఒడ్డులు అనగా ఒకవైపు మంచిర్యాల ఒడ్డు దాటి లాగే అవతలివైపు అంతర్ గాం రామగుండము ,పెద్దపల్లి వైపు వెళ్ళే దారి ఒడ్డు లవెంట నీరు చేరి నిండు కుండలా మారి ప్రవహిస్తున్నది. నీటి మట్టం పెరగడం తో మంచిర్యాల ఒడ్డున ఉన్న మెట్లు, స్నానాల ఘట్టాలు, సమ్మక్క సారలమ్మ గద్దెలు ముప్పావు వరకు మునిగి పోయి దర్శణం ఇస్తున్నాయి. గోదావరి నదిలోకి ఒడ్డును దాటి నీరు ప్రవహిస్తుండటంతో సందర్శకులు, భక్తులతో గోదావరి నది వద్ద సందడి పెరిగింది. నది మోకాళ్ళ లోతు నీటి వరకు వెళ్లి ఫోటోలు. సెల్ఫి దిగుతూ, వీడియోలు తీసుకుంటున్నారు. మంచిర్యాల గోదావరి లో నీటి మట్టం పెరగడంతో స్వయంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్వయంగా నది వద్దకు వెళ్లి పరిశీలించారు .ఇతర సంబధిత అధికారుతో కలసి నీటి మట్టాన్ని, అక్కడి పరిస్తితులను తెలుసుకున్నారు . ప్రజల రద్దీని గమనించారు . వాగులు, నది వద్దకు ఎవరు వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సేవలు అందించేందుకు 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

**నాడు వెల వెల ...నేడు కళకళ :** దాంతో కొన్ని నెలలుగా ముఖ్యంగా మొన్నటి వేసవి కాలంలో కూడా గోదావరి నదిలో నీరు లేక వెల వెల పోయింది. ఈ గోదావరి నదిలో భక్తులు స్నానమాచరించడానికి , ఇతర పుణ్య కార్యక్రమాలకు మంచిర్యాల పట్టణం తో పాటు చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు, ఇతర జిల్లాల ప్రజలు తరలి వస్తుంటారు . మంచిర్యాల ఇవతలి గట్టు గోదావరి నదిలో చుక్క నీరు లేకపోవడంతో ఇక్కడినుంచి నడక ద్వారా ఇసుకలో దాదాపు రెండు కిలో మీటర్ల అవతల ఉన్న అంతర్ గాం ఒడ్డున ఉన్న నీటిలో గోదావరి నది స్నాలు చేశారు. ముదుసలి, చిన్న పిల్లలు ఎర్రటి ఎండలో కాళ్ళు కాలుతున్న లెక్క చేయకుండా అవతిలి గట్టు వైపు ఉన్న నీటి వరకు వెళ్లి స్నానాలు చేసి తిరిగి మరలి వచ్చారు. ఈ నదిలో స్నానాలు చేయడానికి మంచిర్యాలకు రావాలంటే బస్సు, రైల్వే సౌకర్యం తో పాటు ఆటో, ఇతర వాహనాలు రాక పోకల సౌకర్యం ఉన్నది . అలాగే ఈ గోదావరి నదికి వెళ్ళడానికి గోదావరి నది దాకా మంచి రోడ్డు సౌకర్యం, గోదావరి నది ఒడ్డున శివాలయం ఇతర సౌకర్యాలు ఉన్నాయి. ఏది ఏమైనా గోదావరి నది వద్ద నీటి ప్రవాహం ఎక్కువ ఉండటంతో ఎలాంటి నీటి ప్రమాదాలు జరుగకుండా భద్రతా ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. నీటి మట్టం తగ్గే వరకు అక్కడ మున్సిపల్ కార్పోరేషన్, పోలీస్, రెవెన్యూ అధికారులు బందో బస్తు ఏర్పాటు చేయాలి, అలాగే స్నానాలు చేయాడానికి కంచెలులు కూడా ఎపారు చేసి రోజు వేక్షణ చేయాలి. ప్రజాప్రతినిధులు కూడా ఈ విషయంలో ప్రజలను అప్రమత్తం చేయాలని పరిశీలకులు భావిస్తున్నారు.

# బాల్ బాట్మెంటల్ ఇంటర్ జిల్లా ఛాంపియన్‌షిప్ క్రీడ పోటీలు





**రెబ్బెన ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ బాల్ బాట్ మెంటల్ అసోసియేషన్ ఆధారంగా అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో షార్ప్ స్టార్ గోలేటి అసోసియేషన్ సహకారంతో 23, 24, తేదీలలో గోలేటి సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగును, ఈ క్రీడలలో తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల స్త్రీ, పురుషులు జట్లు పాల్గొంటాయి, ఇందులో ప్రతిభ కలిగి ఎంపికైన వారు తమిళనాడు రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు.

ఈ క్రీడలలో సుమారుగా 300 మంది క్రీడాకారులు, అధికారులు పాల్గొంటారు, వీరికి ఉచిత వసతి భోజన సదుపాయాలు కల్పిస్తారు, జిల్లా బాల్బాడ్ మెంటల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి తిరుపతి సంయుక్త పరిగణలో తెలిపారు.

## జైనథ్‌లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి



**ఆదిలాబాద్ టౌన్ ప్రజాజ్యోతి 21 :** అదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రం రైతు వేదికలో గురువారం రోజున అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ చేతులమీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు జైనథ్ మండలానికి 19 బేల మండలానికి 18 సాత్నాల మండలానికి 4 లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి, జైనథ్ మార్కెట్ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, జైనథ్ బిజెపి మండల అధ్యక్షుడు లోక కరుణాకర్ రెడ్డి, పలువురు నాయకులు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**లక్ష్మణ చాంద, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో గురువారం రోజున వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష ఆదేశాల మేరకు బుడగ జంగం కాలనీలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త నమోనాలు సేకరించి తగిన మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య, విద్య, బోధనలో భాగంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. వర్షాకాలం వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. దోమల నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇంటి ముందు మురుగు కాలువలు చెత్తాచెదారంతో నిండకుండా శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ప్రజలు వర్షాకాలం వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగాలని అన్నారు. జ్వరం వస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం యాస్మిన్, ఆశ వర్కర్ ఆడెపు శారద, దొంతుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో కొత్తగా చేపట్టే పనుల జాతరపై సిబ్బందితో అవగాహన



**లక్ష్మణ చాంద, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి) :** మండల కార్యాలయంలో గురువారం రోజున గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నేడు ప్రారంభించే పనుల జాతర పై అధికారులతో ఎంపీడీవో రాథోడ్ రాద సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రతీ గ్రామ పంచాయతీకి ఇంకుడు గుంతలు, పశువుల పాక, పాఠశాలలకు ప్రహరీ గోడ, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభంచేయాలని ఎంపీడీవో సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణము వేగవంతం చేసి లబ్ధిదారులకు నిధుల విడుదలతో ఎలాంటి జాప్యం జరగకుండా చూసుకోవాలని అన్నారు. భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం పనులు మరింత వేగవంతం చేసి బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ మెషిన్ తో స్ప్రే చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఏపీఓ,టిఏలు, పంచాయతీ కార్యదర్శులు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సోన్ మండల లబ్ధిదారులకు ఆర్థిక చేయూత



**సోన్, ఆగస్టు 21, (ప్రజా జ్యోతి) :** సోన్ మండలం లోని పాక్ పట్ల, వెల్మల్ గ్రామాలకు చెందిన పలు లబ్ధిదారులకు నిర్మల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి గురువారం రోజున డిసిసి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమ భీమారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే, నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, కొట్టె శేఖర్, బొడ్డు లక్ష్మణ్,గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## సుందిల్ల మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ మాదిగ



**జైపూర్ ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సుందిళ్ల మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించారు, వేలాల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ తల్లి కీ.శే. సుందిల్ల శంకరమ్మ మృతిచెందగా, ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, మల్లేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ధైర్యం కోల్పోవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకుడు పెర్క శ్యామ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ లింగంపల్లి శ్రీనివాస్, సమ్మయ్య, జలంపల్లి శ్రీనివాస్, చిప్పకుర్తి మల్లేష్, చిప్పకుర్తి సతీష్, సరగం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తప్పని యూరియా కష్టాలు

– రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం




**దేవరకద్ర ఆగస్టు 21 ప్రజాజ్యోతి** మండలంలోని రైతులకు యూరియా బస్తాలు సకాలంలో అందించడంలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని రైతులు ఆరోపిస్తున్నారు. గురువారము యూరియా కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద అలాగే మండల పరిధిలోని నాగారం సొసైటీ వద్ద క్యూలో నిలబడి పడిగాపు లు కాస్తున్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి మండలంలో యూరియా బస్తాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు యూరియా కోసం ప్రతిరోజు ప్రాథమిక సహకార కేంద్రం వద్ద బారులు తీరుతూ చెప్పులు పెట్టి గంటల తరబడి నిలబడి ఉండవలసి వస్తుందని రైతులు అంటున్నారు. పట్టాదారు పాసు బుక్కు ఆధార్ కార్డు ఉంటేనే యూరియా ఇస్తున్నారని రైతులు తెలిపారు. రైతు సేవ కేంద్రాల వద్ద కూడా ఒక యూరియా బస్తా వెంబడి 300 అదనంగా తీసుకుంటున్నారని కొంతమంది రైతులు ఆరోపణలు చేస్తున్నారు. అధికారులు దీనిపై శ్రద్ధ తీసుకొని ఇలా జరగకుండా ఉండేందుకు రైతులకు సకాలంలో యూనియన్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రజలు కోరుతున్నారు.

# గణేష్ శోభాయాత్రకు డీ జేలు పెట్టరాదు

– ప్రతి మండపం వద్ద సిసి కెమెరాలు పెట్టాలి – ప్రజలకు ఇబ్బందులు కలవకుండా శోభయాత్ర చేయాలి – జిల్లా ఎస్పీ, ఇటిక్యాల ఎస్ఐ హెచ్చరిక




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 21:** జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఇటిక్యాల ఎస్.ఐ కె.రవి ఆధ్వర్యంలో గణేష్ మండపాల నిర్వాహకులకు ఇటిక్యాల మండలం గ్రామ ప్రజలు ఎర్రవల్లి మండల గ్రామ ప్రజలకు విజ్ఞప్తి గణేష్ మండపాల నిర్వాహకులు భద్రత బందోబస్తు గణేష్ విగ్రహ కొరకై ఆన్లైన్లో నమోదు చేయు విధానం తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన వెబ్సైట్ హెచ్ టి టి పి ఎస్ పోలీసుపోర్టల్. టీఎస్ పోలీస్.గవర్నమెంట్. ఇన్ఇండెక్స్.హెచ్టిఎం నందు దరఖాస్తు చేసుకోవాలి"గణేష్ మండపాల" నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి గణేష్ మండపాలు ఎమర్జెన్సీ,వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.జిల్లా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ డీజే ను ఏర్పాటు చేయరాదు గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేయాలి గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు,పాటలు పూర్తిగా నిషేధం విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు అనుమానాస్పదమైన వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత ఇటిక్యాల ఎస్.ఐ కె.రవి కి తెలుపగలరు.

# నకిలీ ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

– జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్




**దేవరకద్ర ఆగస్టు 21 ప్రజా జ్యోతి** ఎరువుల దుకాణాల యజమానులు రైతులకు నకిలీ ఎరువులు గాని విత్తనాలు గాని విక్రయిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ హెచ్చరించారు. గురువారము మండల కేంద్రంలో కొన్ని ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాల యజమానులు రైతులను మోసం చేయకుండా వారికి సకాలంలో నాణ్యమైన ఎరువులను అలాగే విత్తనాలను పంపిణీ చేయాలని ఆయన కోరారు. అలాగే బాలుర పాఠశాలను కూడా ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన కోరారు. తదుపరి మధ్యాహ్నభోజన పథకాన్ని కూడా ఆయన పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆయన కోరారు. ఆయన వెంట తహసిల్దార్ కృష్ణయ్య, ఆర్ ఐ శరత్ నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు మారండి.. మంచిగా బతకండి..

- మంచి నడవడికతో సమాజంలో గౌరవం పొందాలి
- జీవితంలో తప్పులను సరిదిద్దుకొని సమాజానికి మేలు చేయాలి
- రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలు, పండగల సందర్భంగా రౌడీషీటర్ల పై స్పెషల్ ఫోకస్
- రౌడీ షీటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** రౌడీయిజం చేస్తూ డబ్బులు వసూలు చేయడం, పదే పదే ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్న రౌడీలు సమాజంలో మంచి నడవడికతో జీవిస్తూ అందరి ఆదరణ గౌరవాన్ని పొందాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలోని నేర చరిత్ర కలిగిన 106 మంది రౌడీషీటర్లతో జిల్లా ఎస్పీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని మంచి నడవడికతో బ్రతకాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరస్థులు చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యం అని నేరస్థులు తమ అకృత్యాలు పునరావృతం కాకుండా సరైన మార్గదర్శకత్వంతో వారి ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. మొండిగా ఉండి, తమ పాత పద్ధతులను వదులుకోని వారి మీద అదేవిధంగా మళ్ళీ నేరాలు చేసే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పిడి యాక్ట్) నమోదు చేస్తామని హెచ్చరించారు. నేరం చేసే ముందు, మీరు మీ కుటుంబాలు, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలి, రౌడీ షీటర్లు మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహద పడినట్లయితే, వారి షీట్లు తొలగించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. భవిష్యత్తులో నేర చరిత్ర ఉన్నా వ్యక్తులు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. అలాగే ఏదైనా ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని అన్నారు. ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రానున్న పండుగల సందర్భంగా జిల్లా పరిధిలో ఎలాంటి మతపరమైన గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ ఉమామహేశ్వరరావు, డిసిఆర్బి ఎస్సై తిరుపతి రెడ్డి, జిల్లాలో అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు పోలీసు సిబ్బంది రౌడీషీటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి

# భూమి పూజ చేసిన నాయకులు

– గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**చిన్నంబావి మండలం, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో గురువారం గ్రామానికి చెందిన యస్. భవిత రాజేశ్వరి గడ్డం మాధవి తదితర లబ్ధిదారులకు సంబంధించి స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నర్సి%శీ%హ్మా, రెడ్డి, చుక్కారావు, హనుమంతరావు, మాజీ వార్డ్ నెంబర్ గడ్డం నరహరి. మూగి. కురుమయ్య ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.నిర్మాణం పనులు కూడా త్వరగా పూర్తి అయ్యేందుకు లబ్ధిదారులు కృషి చేయాలని అన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతిష్టాత్మకంగా నిబంధన మేరకు నిర్మాణం జరిగేలా చూస్తామని అన్నారు. పేదోడి సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సహకారం అవుతుందని అన్నారు. ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చూస్తామని ప్రజలు ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి, శ్రీనివాసులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహ రెడ్డి చుక్కారావు హనుమంతరావు యస్. శ్రీనివాసులు మూగి, పెద్ద కురుమయ్య గడ్డం నరహరి, నరేందర్ గౌడ్ బోయ గోపాల్ బాలరాజ్ గౌడ్ గడ్డం తిరుపతి లక్ష్మయ్య గౌడు వెంకన్న గౌడ్ మేస్త్రిలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం, ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**గద్వాల ఆగస్టు21(ప్రజా జ్యోతి ప్రతినిధి):** గ్రంథాలయానికి అవసరమైన పాఠ్య పుస్తకాలను,మరుగుదొడ్లు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలియజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీలో లైబ్రరీ రూములు,విద్యార్థుల అవసరమైన సౌకర్యాలు,గ్రంథాలయ పుస్తకాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు చదువుతున్న విధానం,ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మరుగుదొడ్ల ప్రధాన సమస్యగా పేర్కొన్న వెంటనే కలెక్టర్ వెంటనే స్పందించి ఇంజనీరింగ్ అధికారులకు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. లైబ్రరీలో ఎదుర్కొంటున్న మిగతా సమస్యల పూర్తి జాబితాను సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ఆ జాబితా ఆధారంగా సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రంథాలయంలో పుస్తకాలను సక్రమంగా పేర్చాలని, విద్యార్థులు సులభంగా ఉపయోగించగలిగే విధంగా ఉండాలని లైబ్రేరియన్ కు సూచించారు.లైబ్రరీలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లను విద్యార్థులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త లైబ్రరీ భవనం త్వరలో నిర్మాణం ప్రారంభమై,మరింత ఆధునిక, సౌకర్యవంతమైన లైబ్రరీ విద్యార్థులకు అందుబాటులో ఉండబోతుందని ఆయన తెలిపారు.కొత్త లైబ్రరీ భవన నిర్మాణాన్ని పరిశీలించి వివరాలను మున్సిపల్ కమిషనర్ తో అడిగి తెలుసుకున్నారు.విద్యాభివృద్ధి కోసం లైబ్రరీని,పుస్తకాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి మీ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం కలెక్టర్ జమ్మిచేడులోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణాలు చేపట్టిన బిల్లుల చెల్లింపులు సక్రమంగా అందుతున్నాయా అని లబ్ధిదారున్ని అడిగి తెలుసుకున్నారు.మొదటి విడతగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని లబ్ధిదారునికి సూచించారు. లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అంతే విధంగా మున్సిపల్ కమిషనర్లకు లాగిన్ ఐడీ ఇవ్వాలని ఏ.డి మైన్స్ కి ఆదేశించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, లైబ్రేరియన్ రామాంజనేయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు దయానంద విద్యామందిర్ పూర్ణాహుతి

– వేదప్రచార శ్రావణి జ్ఞానయజ్ఞంలో దంపతులు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని దయానంద విద్యామందిర్ పాఠశాలలో ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నిర్వహించే ద్విదివసియ శ్రావణి వేద ప్రచార కార్యక్రమంలో భాగంగా వేదప్రచార శ్రావణి జ్ఞానయజ్ఞం వైభవంగా కొనసాగుతుంది. ఇట్టి వేద ప్రచార శ్రావణి జ్ఞాన యజ్ఞంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని యజ్ఞ పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు కర్ని లక్ష్మీ స్వామి మాట్లాడుతూ విద్యార్థుల భావి జీవితానికి భరోసా కల్పించే విధంగా విద్యాబోధన సాగిస్తూ విద్యార్థులను ఉన్నత స్థానానికి చేర్చి వారి జీవితం సుఖమయం చేసేవిధంగా మార్గనిర్దేశనమే లక్ష్యంగా ఎంచుకొని కేవలం విద్యను అందించడమే కాకుండా ధర్మాచరణ పారాయణులుగా ధర్మానుసారంగా జీవించే విధంగా విధంగా ధార్మిక నైతిక విలువలను పెంపొందించేందుకు నిన్నటి నుండి ప్రారంభమైనటువంటి వేద ప్రచార శ్రావణి జ్ఞానయజ్ఞం కార్యక్రమం ఈ రోజు ఉదయం 11 గంటలకు పాఠశాల ఆవరణలో వంద మంది పుణ్యదంపతులతో అత్యంత వైభవంగా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు కూడా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా పాఠశాల నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు కర్నే లక్ష్మీ స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

– ప్రజా సేవకులు వజ్రాల రమేష్



**వనపర్తి టౌన్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** పాఠశాల విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని ప్రజా సేవకులు వజ్రాల రమేష్ తెలిపారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 24వ వార్డు బండారునగర్ లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని వజ్రాల రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యానికి, ఎదుగుదలకు అహారం చాలా అవసరమని మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. బియ్యం నాణ్యత, ఆహారంలో పురుగులు లేకుండా, వంటశాల పరిశుభ్రత పాటిస్తూ, వంట సిబ్బందికి సూచనలు ఇస్తూ నాణ్యమైన ఆహారం అందించడానికి ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి అని అన్నారు. విద్యార్థులకు సమతుల్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. జాగ్రతలు తీసుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా పెరిగి, మంచి విద్యను అభ్యసించగలుగుతారని తెలిపారు. అందుకు స్పందించిన ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తలు పాటిస్తూ విద్యార్థులకు పోషకాహారం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## యూరియా అక్రమ రవాణాను

# అరికట్టేందుకు కృష్ణ బార్డర్లో చెక్పోస్ట్ ఏర్పాటు

– కృష్ణ బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద ఎస్ఐ నవీద్ తనిఖీలు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణ మండలంలోని కర్ణాటక సరిహద్దులో నారాయణపేట జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు యూరియా అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని యూరియా అక్రమ రవాణా పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ ఎస్ ఎం నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్ ఎం నవీద్ మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా యంఎఓ, కృష్ణ మండలం తాసిల్దార్ లతో కలిసి కృష్ణ చెక్పోస్ట్ ను తనిఖీ చేయడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు.

## రాయపర్తి మండల కేంద్రంలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

**– బోనమెత్తిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**– మారెమ్మ ముత్యాలమ్మ గుండెల్లో ప్రత్యేక పూజలు**





**రాయపర్తి ఆగస్టు 21 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గురువారం మారమ్మ తల్లి బోనాల వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఫౌండేషన్ ఆధ్వర్యంలోద్వారా విగ్రహానికి పెయింటింగ్ వేసి ప్రారంభించి, అనంతరం స్థానిక నాయకుల పిలుపు మేరకు మారమ్మ తల్లి బోనాల పండుగ లో ముఖ్య అతిథిగా పాల్గొని, బోనము ఎత్తుకొని ప్రత్యేక పూజలు చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు, మహిళా నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వెంకటాపురం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని బాలసాని వేణు స్వగృహం వద్ద గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.దీర్ఘకాలికంగా వివిధ రకాల వ్యాధులకు సంబంధించి ప్రైవేటు హాస్పటల్లో వైద్యం పొంది ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు పెట్టుకున్న వెంకటాపురం మండలానికి చెందిన కుమ్మరి నాగలక్ష్మి ఉప్పెడువీరాపురం రూ.30,500,బొల్లె కోటేశ్వరరావు మర్రిగూడెం రూ.80 వేలు,పెండ్యాల వీరబ్రహ్మం వెంకటాపురం రూ.60వేలు మంజూరైన చెక్కులను మాజీ జెడ్పిటిసి పాయం రమణ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు,మద్దుకూరి ప్రసాద్,అబ్రహం పాల్గొన్నారు.

## కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు



**రాయపర్తి, ఆగస్ట్ 21 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మడిరాజుల రాకేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసి మరియు అనారోగ్యంతో బాధపడుతున్న అలకుంట ఐలమ్మను పరామర్శించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, ఎండీ యూసఫ్, కోలా సంపత్, మండల పార్టీ నాయకులు తోట నర్సింగం, అలకుంట స్వామీ, వంగాల యాదగిరి, వాసం సత్యం, బండారి నర్సయ్య, కుందూరు యాదగిరి రెడ్డి, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఉబ్బని మధు, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్, గారే నరేష్, గారే విష్ణు, ప్రవీణ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కొరకు స్థల పరిశీలన

**– కొత్త మార్కెట్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించాలి – ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాలకు ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ దివాకర అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మార్కెట్ గురించి అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం బండారుపల్లి రోడ్డులో ఉన్న జిల్లా పశు వైద్యశాఖ కార్యాలయ ఆవరణంను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా కేంద్రంలో ఒకే మార్కెట్ ఉన్నందున,జిల్లా పశువైద్య శాఖ కార్యాలయ ఆవరణంలో కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను నిర్మించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ములుగు ఆర్డీఓ వెంకటేష్,మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్,జిల్లా పశు వైద్య శాఖ అధికారి కొమురయ్య,ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జయగిరి గ్రామంలో పంచాయతీ కార్మికుడి మృతి

**పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**హసన్‌పర్తి, ఆగస్టు–21(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామ పంచాయతీ కార్మికుడు రేణికుంట్ల బలయ్య ఉద్యోగ రీత్యా పనులు నిర్వహిస్తుండగా, కాలుజారి కింద పడిపోవడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలించినా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన స్థానిక నాయకులు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్‌చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, పిఏసీఎస్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, మండల నాయకులు పల్లె బుచ్చి రెడ్డి, జయగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు రాయంచ ప్రభాకర్ (జడ్పీటీసి అభ్యర్థి), రేణికుంట్ల పరమేశ్వరి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కనరబోయిన సుభాష్, ప్రధాన కార్యదర్శి జగిని సంతోష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణికుంట్ల ప్రవీణ్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు గొర్రె సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గీకురుగుట్ల స్వామి, పిట్టల రాజకుమార్, పోగుల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నాతకోత్సవంలో పిహెచ్డి పట్టా అందుకున్న నగునూరి రాజేందర్



**హసన్ పర్తి, ఆగస్టు–21(ప్రజాజ్యోతి) :** వరంగల్ నగర శివనగర్‌కు చెందిన నగునూరి రాజేందర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా కంప్యూటర్ సైన్స్–ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. రాజేందర్ పదవ తరగతి వరకు ప్రభుత్వ హైస్కూల్‌లో చదివి, అనంతరం ఉన్నత విద్యను హన్మకొండలో అభ్యసించారు. ప్రస్తుతం వరంగల్‌లోని కిట్స్ విద్యాసంస్థలో సమాచార సాంకేతిక విభాగంలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్నారు. తన పరిశోధనలో భాగంగా "అధునాతన గణాంక–రేఖాగణిత ఆధారిత పరిమాణాల తగ్గింపు విధానం" అంశంపై ప్రబంధాన్ని సమర్పించినట్లు తెలిపారు. హైదరాబాద్ సీబీఐటీ లోని ప్రొఫెసర్ ఎం.వేణుగోపాల చారి పర్యవేక్షణలో ఈ పరిశోధన విజయవంతమైంది. శాటిలైట్ చిత్రాలు, వార్తల డేటా, భాషా నమూనాల డేటా వర్గీకరణలో ఈ పరిశోధన పద్ధతి ఉపయోగకరమని రాజేందర్ పేర్కొన్నారు. డేటా వినియోగంలో ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడం తన పరిశోధన ప్రధాన లక్ష్యం అని తెలిపారు.

## మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యతపై అవగాహన






**హసన్ పర్తి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి,మండల కేంద్రం లోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం మట్టి వినాయక విగ్రహాల ఆవశ్యకతపై వేల కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుతోట శాంతారాం కర్ణ అధ్యక్షత వహించారు.గత 23 సంవత్సరాలుగా పాఠశాలలోని పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను ప్రకృతి సిద్ధంగా జరుపుతున్నారు. పాశ్చాత్య పోకడలకు లోనై రసాయన పూరిత ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగించడం వలన చెరువులు కలుషితమవుతాయని, చేపలు, పశుపక్షులు ప్రాణాలు కోల్పోతున్నాయని శాంతారాం కర్ణ తెలిపారు. మట్టితో తయారు చేసిన విగ్రహాల ద్వారానే పండుగ జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం విద్యార్థులచే వేలన్నర మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఈ కృషికి పాఠశాలకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పర్యావరణ అవార్డులు ఆరు సార్లు లభించాయని పేర్కొన్నారు. ఇకముందు కూడా పర్యావరణహిత కార్యక్రమాలైన ధరిత్రి దినోత్సవం, వనమహోత్సవం, కాలుష్య రహిత దీపావళి, హోలీ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామంలో వేల కరపత్రాలను పంపిణీ చేసి మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లె కుమార్




**తొర్రూరు, ఆగస్ట్ 21 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతాపార్టీ(బీజేపీ) సంస్థాగత నిర్మాణం లో భాగంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ ప్రకటించారు. పాలకుర్తి నియోజకవర్గం బీజేపీ పార్టీ సంస్థాగతంగా జనగామ జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న తరుణంలో గురువారం జిల్లా కార్యవర్గంలో తొర్రూరు పట్టణానికి చెందిన మాజీ మండల అధ్యక్షులు పల్లె కుమార్‌కు చోటు కల్పిస్తూ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. తొర్రూరు పట్టణానికి చెందిన పల్లె కుమార్ 2001నుండి ఏబీవీపి కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి,ఏబీవీపి తొర్రూరు పట్టణ ఉపాధ్యక్షులు గా,పట్టణ కార్యదర్శిగా, తొర్రూరు భాగ్ (డివిజన్)కో కన్వీనర్‌గా, కన్వీనర్ గా,ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా, వరంగల్ జిల్లా కో కన్వీనర్‌గా, ఏబీవీపి జిల్లా కన్వీనర్‌గా భాద్యతలు చేపట్టి అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడం జరిగింది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో వేలాది మంది విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఉద్యమంలో ముందుండి పోరాటం సాగించాడు. 2014 నుండి బీజేపీ కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా, 2015 నుండి 2019 వరకు బీజేపీ తొర్రూరు మండల అధ్యక్షులుగా, 2019 నుండి 2025 వరకు బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షులుగా భాధ్యతలు విజయవంతంగా నిర్వర్తించి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న క్రమంలో బీజేపీ అధిష్టానం తన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడుగా భాధ్యతలు అప్పగించారు. ఈసందర్భంగా పల్లె కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షునిగా భాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాం మోహన్ రెడ్డి గార్కి,కేవీఎల్ఎన్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఆరుట్ల ధశమంత్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.బీజేపీ పార్టీ బలోపేతం కోసం అనునిత్యం కష్టపడి పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి స్టాండ్ ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 21 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి స్టాండ్ ఏర్పాటు చేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం నాంచారి మాదుర్ గ్రామంలో స్థానిక అంబేద్కర్ విగ్రహ కమిటీ వినతి మేరకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర విగ్రహానికి ఐరన్ స్టాండ్‌ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, ఎండి యూసఫ్, కోలా సంపత్, మండల పార్టీ నాయకులు గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, ఐత రవి, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, బల్లెం యాదగిరి, ఎండీ యకూబ్, గారే విష్ణు, గారే నరేష్, ప్రవీణ్జ స్థానిక నాయకులు అయిన తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించరు.

ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణ రెడ్డి హాజరై మహాదేవపూర్ మండల బీజేపీ నూతన కార్యవర్గని ప్రకటించారు. మండల అధ్యక్షుడుగా రాంశెట్టి మనోజ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆన్కారి రాజేందర్, సూరం మహేష్, శనిగరం కిష్టయ్య, ఆకుల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శులుగా, గుజ్జుల శంకర్, బొల్లం కిషన్, లింగంపల్లి వంశీ, బల్ల శ్రావణ్ కుమార్, కార్యదర్శులు బంధుగుల సంతోష్, గోరె శ్రీకాంత్, యాదవ్, శ్యామల ప్రశాంత్, కోశాధికారిగా ఉదారి పూర్ణచందర్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడుగా ఓడేటి బాలిరెడ్డి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడుగా సాగర్ల రవీందర్, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడుగా బూడే శేఖర్, ఎస్టి మోర్చ మండల అధ్యక్షుడుగా దుగ్యాల రాములను నియమించరు.

అనంతరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గనికి శుభాకాంక్షలు తెలుపి, ప్రతీ ఒక్కరు కూడా బీజేపీ బలోపేతానికి కృషి చెయ్యాలని, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రానున్న స్థానిక,సంస్థల ఎన్నికలలో బీజేపీ కోసం ప్రతీ ఒక్కరు కష్టపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్, మహాముత్తరాం, మలహార్ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆధార్ సాఫ్ట్వేర్‌పై శిక్షణ కార్యక్రమం

- ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్
- త్వరలో జిల్లాలో కొత్త ఆధార్ కేంద్రాలు
- కొత్త సాఫ్ట్వేర్‌తో ఆధార్ సేవలు మరింత సులభతరం




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ములుగు జిల్లాలో ఉన్న ఆధార్ కేంద్రాల నిర్వాహకులతో ఆధార్ ఆదేశాలమేరకు కొత్తగా వచ్చిన యూనివర్సల్ క్లైంట్ ఆధార్ సాఫ్ట్వేర్ పై ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కొత్త ఆధార్ సాఫ్ట్వేర్ తో ఆధార్ సంబంధిత మొబైల్ నెంబర్ లింక్,చిరునామా నమోదు, పేరులో సవరింపులు,పుట్టిన తేదీలో సవరింపులు,కొత్త ఆధార్ కార్డులు మొదలగు సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు.

ఆధార్ హైదరాబాద్ నుండి వచ్చిన అసిస్టెంట్ మేనేజర్ పసుల రత్నాకర్ ప్రతి ఒక్క సర్వీస్ గురించి ఆధార్ సెంటర్ నిర్వాహకులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా శిక్షణ ఇచ్చారు.18 సంవత్సరాల వయసు ఉండి ఆధార్ కార్డు లేని వారికి అనాధ పిల్లలకు, ఎక్కువ వయసు పైబడిన వారికి సంబంధించిన ఆధార్ సమస్యల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే ఆధార్ సెంటర్ నిర్వాహకులు వారి వారి సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. దరఖాస్తు దారుని నుండి అదనపు రుసుము వసూలు చేసిన, ఎటువంటి పొరపాటు చేసిన,తప్పుడు పత్రాలు అప్లోడ్ చేసిన, అప్లికేషన్ ఫారం తప్పుగా నింపిన దానికి సంబంధించి వివిధ రకాల పెనాల్టీ అమౌంట్ ప్రకారం రూ.1000 రూపాయల నుండి రూ.50 వేల వరకు ఫైన్ విధించబడునని తెలిపారు అలాగే తప్పును బట్టి ఒక నెల నుండి సంవత్సరం వరకు ఆధార్ సెంటర్ ను డిసేబుల్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆధార్ హైదరాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పసుల రత్నాకర్,మీసేవ జిల్లా మేనేజర్ విజయ్,టిజి ఆన్లైన్ మేనేజర్ రాకేష్, ఆధార్ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సాంబయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఎర్రబెల్లి




**హసన్‌పర్తి, ఆగస్టు–21(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండి సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం ఆయన నివాసానికి వెళ్లి సాంబయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షుడు బండి రజనీకుమార్‌తో పాటు గ్రామ స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, సోషల్ మీడియా విభాగం నాయకులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం. రాజు




**భీమదేవరపల్లి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి) :** ముల్కనూర్ నూతన ఎస్సైగా గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. భీమదేవరపల్లి మండలంలో గత రెండున్నర సంవత్సరాలుగా సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నండ్రు సాయి బాబును వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌కు సాధారణ బదిలీలలో భాగంగా బదిలీ అయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎం.రాజు మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలోని లక్కాకులమ్మ దేవాలయం సందర్శించి మొక్కులు సమర్పించుకున్నారు.

## మడిపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలన



**హసన్ పర్తి, ఆగస్టు–21(ప్రజాజ్యోతి) :** జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి విద్యాలత గురువారం హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా నర్సరీ పనులు, గ్రామ కమ్యూనిటీ ప్లాంటేషన్, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం తదితరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. తరువాత జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటగదులను కూడా ఆమె పరిశీలించి విద్యార్థులకు మెరుగైన ఆహార వసతులు కల్పించాలంటూ అధికారులకు సూచనలు చేశారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరగాలని, నాణ్యత లోపం లేకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు కొనసాగించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి, ఏపీవో విజయలక్ష్మి, పీస్ తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీలో తండ్రి బాటలో తనయుడు

**– సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలలో అరుదైన సంఘటన**




**ఎల్కతుర్తి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన వుట్కూరి రాములు గత కొన్ని సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తు ఎదిగిన కమ్యూనిస్టు పార్టీ లీడర్ వుట్కూరి రాములు హన్మకొండ జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.. ఈ తరుణంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలు ఆగస్టు 20 నుండి 22 వరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, గాజుల రామారం మహారాజ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న మహాసభలో తండ్రితో పాటు ఇటీవల క్రియాశీలకంగా హన్మకొండ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న వుట్కూరి ప్రణీత్ గౌడ్ ప్రతినిధిగా ఎన్నికై మహాసభలో పాల్గొనడంతో ఈ తరంలో కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి ఒకే మహాసభలో ఇద్దరు ఒకేసారి పాల్గొనడంతో పలువురు అభినందించారు.

## నాగారంలో దినదశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**హసన్ పర్తి, ఆగస్టు–21 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి గురువారం నాగారంలో జరిగిన గౌరీ తిరుపతిరెడ్డి దినదశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌరు రాజిరెడ్డి, చరణ్‌రెడ్డి, గౌరు అమరేందర్‌రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

## ఫోటోగ్రాఫర్ బ్రహ్మాచారికి ఘన సన్మానం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 21(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా ఆంధ్రప్రభ ఫోటోగ్రాఫర్ మదూరి బ్రహ్మాచారిని తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి స్పీకర్,ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి ఘనంగా సన్మానించారు.



గురువారం హైదరాబాదు నుండి విజయవాడకు వెళుతూ సూర్యాపేట జనగాం క్రాస్ రోడ్ లోని విశ్వబ్రాహ్మణ సంఘము మరియు సామిల్ అండ్ టింబర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తౌడోజు సలేంద్రాచారి నివాసంలో కొద్దిసేపు ఆగి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటో పోటీలో మదూరి బ్రహ్మాచారికి రాష్ట్రస్థాయి అవార్డు రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ సన్మానించి అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులను సాధించాలని వారు ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండగూడూరు లక్ష్మణాచారి, తౌడొజు ఉపేంద్రాచారి,పర్వతం సైదాచారి, బహురోజు ఉపేంద్రా చారి, తౌడోజు రవీంద్రాచారి, తౌడోజు శేషయ్య చారి,మేడారపు బ్రహ్మాచారి,రఘురామాచారి తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రం నిర్మాణంకై భూమి పూజ

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సమగ్ర శిక్ష



నిధుల నుండి తొమ్మిది లక్షలతో భవిత కేంద్రం భవనం నిర్మించుటకు ముగ్గు పోసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి. ప్రభాకర్ రావు ప్రధానోపాధ్యాయురాలు కె. పుష్పలత ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఐఈఆర్పీ సుధామణి, డిఈ, బిల్డర్ చెరుకు అంజయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## నానోయూరియా, డిఎపి వాడకంపై అవగాహన కార్యక్రమం

వలిగొండ ఆగస్టు 21 ప్రజా జ్యోతి మండల పరిధిలోని రైతులకు నానో యూరియా, డీఏపి వాడకంపై మండల వ్యవసాయ అధికారి బి. అంజనీ దేవి అవగాహన



కల్పించారు.నానో (ద్రవ రూప)యూరియా వినియోగంతో రైతులకు ఖర్చులు తగ్గుతాయి. 45 కిలోల యూరియా బస్తా, 500 ఎమ్ ఎల్ నానో యూరియాకి సమానం అని ద్రవ రూపంలో ఉండే నానో యూరియాలో కూడా ప్రస్తుతం రైతులు వాడుతున్న యూరియాకు సమానంగా నత్రజని ఉంటుందని తెలిపారు.నానో యూరియా వాడడం వలన 80 శాతం నత్రజని మొక్కలకు అందుతుందని సాధారణ యూరియా 50 శాతం మాత్రమే అందుతుందని తెలిపారు.నానో యూరియా నేరుగా మొక్కలకు గాని పంట పొలాలకు స్ప్రే చేయడం వలన ఎక్కువ మోతాదులో నత్రజని అంది మొక్క దృఢంగా తయారవుతుందని,పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు జి.శృతి, ఎస్.మహేష్, రైతులు కొలను వెంకట్ రెడ్డి, మల్ల వెంకన్న,మల్ల రాములు, తదితర రైతులు పాల్గొన్నారు.

## శ్రీ వేద ఎలక్ట్రికల్ షాపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి రోడ్డు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వేద ఎలక్ట్రికల్ షాపును మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యతతో కూడిన ఎలక్ట్రికల్ వస్తువులను సరసమైన ధరలకు అందజేయాలన్నారు. యజమాని మాధగోని శీను గౌడ్ కు మంచి లాభాలు రావాలని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, దండు మల్కాపురం మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, నాయకులు బోయ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

తుంగతుర్తి, ఆగస్టు 21,(ప్రజా జ్యోతి): గత 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన



మండలంలో పంటలకు తీవ్రంగా నష్టం జరిగిందని, నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండలం కమిటీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సీతయ్య మాట్లాడుతూ...మండలంలో విస్తారంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో పొలాల్లో నీరు నిలిచి పంటలకు తీవ్రంగా నష్టం కలుగుతుందని, అదేవిధంగ పంట పంట భూములు మోలకెత్తి కుల్లి పోయే పరిస్థితి ఉందని అన్నారు. రెవెన్యూ,వ్యవసాయ శాఖ లు పంటలు పరిశీలన చేసి రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట దిగుబడి రాక కోసం ఎదురుచూస్తున్న రైతుకు అధిక వర్షాల వలన తీవ్రమైన పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టం జరిగిన రైతుకు ప్రభుత్వం ప్రతి ఎకరాకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పలు గ్రామాల్లో రహదారులు వర్షాలకు దెబ్బతిని రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే వాటిని పునరుద్ధరించాలని అన్నారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్టించుకొనే నాధుడు లేక సీజనల్ వ్యాధులు ప్రబలు తున్నాయని,దోమల నివారణ కు ఫాగింగ్ చేయించాలని వీధుల్లో మరోసారి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సామెల్ వెంటనే అన్ని డిపార్ట్ మెంట్ల అధికారులతో రివ్యూ చేసి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోపగాని రమేష్,అఖిల్,గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ లో ఈనెల 29 నుండి మండల స్థాయి పాఠశాలల టోర్నమెంట్

వలిగొండ ఆగస్టు 21 ప్రజా జ్యోతి : వలిగొండ మండల కేంద్రంలో పాఠశాలల మండల స్థాయి టోర్నమెంటు ఈనెల 29 నుండి సెప్టెంబర్ ఒకటో తేదీ వరకు మండల స్థాయి బాల బాలికల టోర్నమెంట్ నిర్వహించబడునని మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ అన్నారు. గురువారం వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి తేదీలు ఖరారు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. 14 సంవత్సరాల బాలబాలికలు 01/01/2012 తర్వాత జన్మించిన వారై ఉండాలని,17 సంవత్సరాల బాలబాలికలు 01/01/2009 తర్వాత జన్మించిన వారై ఉండాలని పేర్కొన్నారు. 29/08/2025 రోజున కబడ్డీ 17 సంవత్సరాల బాల బాలికలు,(55%నస్ర% ల బరువు మించకూడదు) 14 సంవత్సరాల బాలురు ( 51%నస్ర%) లు,



బాలికలు(48 %నస్ర%) ల బరువు కలిగిన వారికి టోర్నమెంట్ నిర్వహించబడును. 30/08/2025 రోజున 14, 17, సంవత్సరాల బాల బాలికలకు వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ నిర్వహించబడును. 01/09/2025 రోజున 14, 17 సంవత్సరాల బాల బాలికలకు కోకో టోర్నమెంట్ నిర్వహించబడును. కావున విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ టోర్నమెంట్ ను విజయవంతం చేయగలరని కోరారు. ఈ సమావేశంలో స్థానిక ఫిజికల్ డైరెక్టర్ జి .స్వామి రాజు,జి.చంటీ ప్రసాద్, ఎ.మల్లేశం, రాంప్రసాద్, మహేష్, బి. ఐలయ్య, పాల్, తదితర వ్యాయామ ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో "యువ వికాసం" కార్యక్రమం

మునుగోడు, ఆగస్టు,21, (ప్రజా జ్యోతి ): లయన్స్ క్లబ్ మునుగోడు ఆధ్వర్యంలో, వ్యక్తిత్వ వికాసం, లక్ష్య సాధనపై ప్రేరణాత్మక ఉపన్యాసాలు అందించడంతో



320ఈ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మదన్‌మోహన్ రెపాల గారి అధ్యక్షుడు మానస పుత్రిక కార్యక్రమం, క్లబ్ అధ్యక్షుడు ఎంజేఎఫ్ లయన్ నారబోయిన రవి ఆదేశాల మేరకు గురువారం నాడు "యువ వికాస్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మునుగోడు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల మరియు గర్ల్స్ గురుకుల జూనియర్ కాలేజ్ (కమ్మగూడెం) లో జరిగింది. విద్యార్థినులకు ఆత్మవిశ్వాసం, పాటు, వారితో ప్రత్యేకంగా ఇంటరాక్షన్ నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. మోటివేషనల్ స్పీకర్స్ లయన్ పూర్ణ శశికాంత్ , లయన్ దీపికా మామిడిపల్లి విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలపై చర్చిస్తూ, సమయం విలువ, కష్టపడి చదివే అలవాటు, ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడం, టీమ్ వర్క్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులను ప్రేరేపించారు. నేటి యువతలోని శక్తి సద్వినియోగం అవ్వాలి. మీరు చదువులో, క్రీడల్లో, సాంఘిక సేవలో ప్రతిభ చూపితే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఈ యువ వికాసం కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి" అని పిలుపునిచ్చారు. అలాగే ముఖ్య అతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ చైర్మన్ %ం% క్లబ్ ఎక్స్టెన్షన్ కో-చైర్మన్ పీఎంజేఎఫ్ లయన్ యర్రమాద శ్రీనివాస్ గారు మాట్లాడుతూ %-% లీడర్‌షిప్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నాలజీ వినియోగం, సర్వీస్ మైండ్‌సెట్ వంటి అంశాలపై విద్యార్థులను దృఢంగా ముందుకు నడిపేలా సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పుష్పలత, శ్రీమతి సంధ్య సహకారాన్ని క్లబ్ సభ్యులు అభినందించారు. కార్యక్రమాన్ని వైస్ ప్రెసిడెంట్ మిర్యాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి లయన్ పాలకూరి నరసింహ, సెక్రటరీ లయన్ మిర్యాల వెంకటేశం సమన్వయం చేశారు. అలాగే లయన్ మిర్యాల శ్రీనివాసులు, నారబోయిన సుధాకర్, రావిరాల కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు

## వై టి పి ఎస్ వద్ద భూ నిర్వాసితుల సంబరాలు

### 335 ఉద్యోగాలు కల్పించినందుకు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు స్థానిక ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

దామరచర్ల, ఆగస్టు 21,(ప్రజా జ్యోతి):



దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ వద్ద గురువారం భూ నిర్వాసితులు సంబరాలు జరుపుకున్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు పరిహారంతో పాటు ఉద్యోగాలు కల్పిస్తామంటూ అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. దాదాపు ఏడు సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగాల కోసం నిర్వాసితులు ఎదురుచూస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ) వారికి ఉద్యోగాలు కల్పించేందుకు ముమ్మరంగా కృషి చేశారు. ఇప్పటికే 112 మందికి ఉద్యోగాలు కల్పించగా, మరో 335 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. శుక్రవారం డిప్యూటీ సీఎం చేతుల మీదుగా జాబ్ కార్డులు అందజేయనున్నారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించిన సందర్భంగా తాళ్ల వీరప్ప గూడెం, వీర్లపాలెం తదితర గ్రామాలకు చెందిన భూనిర్వాసితులు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులుఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల చిత్రపటానికి పవర్ ప్లాంట్ ఎదుట పాలాభిషేకం చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి,స్వీట్లు పంచుకొని జేజేలు కొడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవర్ ప్రాజెక్టు కోసం



భూములను ఇచ్చి సర్వం కోల్పోయిన 335 మంది భూ నిర్వాసితులకు ఉ ద్యోగాలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వంఆదుకుందన్నారు.తమకు ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం ఉ ద్యోగాలుకల్పించలేదన్నారు.ఆ హామీని నెరవేర్చేలా అహర్నిశలు కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయి కింది చిన్నకోటయ్య, రాయి కింది ఫణి,వీరబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ ఏరియాలో మహిళా అవగాహన సదస్సు

### ఆడది అంటే అబల కాదు.. ఒక శక్తి మహిళా పోలీస్ స్టేషన్ సిఐ అర్జునయ్య

భువనగిరి, ఆగస్టు 21(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని ఇండస్ట్రియల్ ఏరియాలోటీ షర్ట్ కంపెనీ లో మహిళ పోలీస్ స్టేషన్ ఎస్సై అందాలు ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, పాల్గొన్న మహిళా పిఎస్ సిఐ అర్జునయ్య మాట్లాడుతూ కర్మాగారాలలో పనిచేసే మహిళలకు ఎటువంటి ఆపద వచ్చిన లేదా అత్యాచారాలకు గురి అయినవెంటనే మహిళా



పోలీస్ స్టేషన్ లో కానీ పట్టణ పోలీస్ స్టేషన్లో కానీ ఫిర్యాదు చేయాలని,అన్నారు. అదేవిధంగా సమాజంలో నానాటికి మహిళలపై దాడులు అత్యాచారాలు పెరిగిపోతు న్నాయని,వాటన్నిటిని నిరోధించ డానికి ప్రభుత్వం ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుందని తెలిపారు.ముందుగా,మహిళలు తమకు తాము రక్షించుకునే విధంగానేటి సమాజంలో తయార వ్వాలని అన్నారు.ఆడది అంటే అబల కాదని ఒక శక్తి అని అన్నారు.ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ముఖ్యంగా మహిళలకు అన్ని రకాలుగా అన్ని విధాలుగా అండగా ఉ ంటుందని ప్రత్యేకంగా శీ టీమ్స్ కూడ ఏర్పాటు చేయడం జరిగిందని ధైర్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు.అవగాహనా కార్యక్రమం లొ ఏ.ఎస్.ఐ.రాములు హెడ్ కానిస్టేబుల్,శ్రీనివాస్ చారి రమేష్,మహిళా పోలీస్ కానిస్టేబుల్ సునీత సి డి ఈ డబ్బ్యూ,కౌన్సిలర్స్ సరిత స్వర్ణలత,ప్రసన్న లక్ష్మి స్నేహలతలుపాల్గొన్నారు.

## 25 న జరిగే బీసీ ల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి!

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి ): బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరాపార్కు లో



నిర్వహించనున్న బీసీల సత్యాగ్రహ దీక్ష కు బీసీ లందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను రాజకీయ పార్టీలు నేటికి మోసం చేస్తూనే ఉన్నాయని, ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు బీసీల గురించి గళం విప్పుతున్నప్పటికీ కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల గురించి ఎందుకు చట్టం చేయలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయి తప్ప బీసీలకు న్యాయం జరిగే దిశగా ఏ ప్రభుత్వం కూడా శాశ్వత పరిష్కారం తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు అంటే రాజకీయ పార్టీలకు ఓట్లు వేసే ఓటు బ్యాంకు గానే పార్టీలు చూస్తా ఉన్నాయన్నారు. జనాభాలో అత్యధికంగా ఉ న్నటువంటి బీసీలకు విద్యా ,ఉద్యోగ ,రాజకీయ రంగాలలో జనాభాకు తగ్గట్టుగా ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాలన్నారు. బీసీలపై కపట ప్రేమ చూపి బిసి లను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలపై భిన్నంగా ఈనెల 25న బీసీల కోసం 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ .కృష్ణయ్య ఇందిరాపార్కు లో చేపట్టిన సత్యాగ్రహ దీక్ష కు బీసీ లందరూ పార్టీలకు అతీతంగా హాజరై బీసీ రిజర్వేషన్ల సాధనకు ప్రతి ఒక్కరు కలిసి పోరాటంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గంగాధర్, బోయిన ఉపేందర్, శ్రీకాంత్, నరేష్, సతీష్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తాల గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

చందూరు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి): శ్రావణ మాసాన్ని చందూరు మండలం కస్తాల గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు బోనం పటువలను



కుంకుమ పసుపులతో పూదించి వేప ఆకు మామిడి ఆకు దీపారాధనతో అలంకరణ చేసి సంప్రదాయ దుస్తులు ధరించి తలపై బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుతో ఆటలతో శివసత్తులు ఊగుతూ గ్రామ దేవత బొడ్రాయి చుట్టూ కోట మైసమ్మ చుట్టూ ప్రదర్శనలు చేసి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించుకుంటూ ముక్కులు చెల్లించుకుంటూ ముత్యాలమ్మ గుడి వద్దకు చేరి ప్రదర్శనలు చేసి నైవేద్యం సమర్పించి చిన్నారులకు పెద్దలకు నైవేద్యం పంచుతూ గ్రామదేవతలకు మేకపోతులను కోడిపుంజులను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలి

## – మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే డిమాండ్





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 22. బిచ్కుంద.(ప్రజాజ్యోతి)** వారం రోజులుగా కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే డిమాండ్ చేశారు. డోంగ్లి మండలంలో పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను ఆయన పరిశీలించారు. జుక్కల్ నియోజకవర్గ వ్యాప్తంగా దెబ్బతిన్న పంటలకు వెంటనే పంట నష్టం అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్టం అందించాలని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పంట పెట్టుబడి సాయంగా రైతుబంధును అందించేవారని, 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాయ ప్రజలకు మాటలు చెప్పి.. గద్దెనెక్కి రైతులను విస్మరించిందని మండిపడ్డారు. రైతులకు అందించాల్సిన రైతుబంధును నాలుగు సీజన్లకు గాను ప్రతి ఎకరాకు 30 వేల రూపాయలను అందించాల్సి ఉండగా 11 వేల రూపాయలని అందించిందని, మిగతా ప్రతి ఎకరాకు19వేల రూపాయలు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, రుణపడి ఉన్న రైతుబంధు మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడంతో పాటు వర్షాల వల్ల దెబ్బతిన్న పంట నష్టపరిహారాన్ని కూడా వెంటనే రైతులకు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

**అధికారులకు ధన్యవాదాలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే**

గత నాలుగు రోజుల క్రితం కురిసిన నియోజకవర్గంలోని నిజాంసాగర్, కౌలాస్ నాలా ప్రాజెక్టులలో ఎగువ నుండి వరద నీరు వచ్చి చేరడంతో నిజాంసాగర్, కౌలాస్ నాల వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో బిచ్కుంద మండలంలోని శేట్లూరు గ్రామంలో ముగ్గురు గొర్రెల కాపరులు, ఒక రైతు తో పాటు 656 గొర్రెలను ప్రాణాలతో పాటు రక్షించిన అధికారులకు, రెస్క్యూ టీం సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే తో పాటు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సిబ్బంది ఇష్టారాజ్యం

## – హాజరు పట్టికలో ఉన్న విద్యార్థులకు రోజు వచ్చే విద్యార్థులకు పొంతనే లేదు




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 22. బిచ్కుంద. (ప్రజాజ్యోతి)** బిచ్కుంద మండల కేంద్రంలోని 13వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రం పై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా ఆ కేంద్రంలో టీచర్, ఆయా ఇష్టారీతిన విధులు నిర్వర్తిస్తున్నారు. అంగన్వాడి కేంద్రానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణ కోరువడడంతో అంగన్వాడీ టీచర్ మరియు ఆయా ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారు.

**సిబ్బంది ఇష్టారాజ్యం..**

బిచ్కుంద మండల కేంద్రంలోని 13 వ వార్డులో గల అంగన్వాడీనిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. టీచర్, ఆయా సమయపాలన పాటించడం లేదు. ఇష్టారీతిన కేంద్రాలు తెరుస్తున్నారు. సమయానికి ముందే మూసివేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రం లో పిల్లలు లేకున్నా.. ఉన్నట్లు రిజిస్టర్లో నమోదు చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఐదు నుంచి 6 మంది పిల్లలే వస్తున్నప్పటికిని రికార్డులో 18 వరకు ఉన్నట్లు రాస్తున్నారు. వారి పేరు మీద వచ్చిన సరుకులను పక్కదారి పట్టిస్తున్నారు. అంటూ పలువురు గుసగుసలాడుకుంటున్నారు.

**అధికారుల పట్టింపేది..!**

బిచ్కుంద మండల కేంద్రంలోని 13వ వార్డులో గల అంగన్వాడి సెంటర్ పై సీడీపీవో పర్యవేక్షణ ఉండాలి. కానీ సిడిపిఓ పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టరీతిన మారిందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అంగన్వాడి సెంటర్లలో ప్రభుత్వం ఓవైపు చిన్నారులకు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సూచిస్తోంది. వివిధ పథకాలు అమలు చేస్తూ లబ్ధిదారుల సంఖ్య పెంచాలని ఆదేశిస్తోంది. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మండలంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై దృష్టి పెట్టాలని, విధులు సక్రమంగా నిర్వహించనివారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంగన్వాడి కేంద్రంలో 18 మంది చిన్నారులు ఉండగా రోజుకు కనీసం ఐదారు మంది విద్యార్థులు కూడా హాజరు కాకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఉదయం 9 గంటలకు తెరవాల్సిన అంగన్వాడి కేంద్రం 10:30 గంటలు అయినా తెలుసుకోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసేందుకు ఎన్నో చర్యలు చేపడుతున్నాయి. వీటిని పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. క్షేత్రస్థాయిలో వీటి పరిస్థితి మాత్రం అధ్వానంగా ఉంది కనీసం బాలింతలు, గర్భిణులకు పోషకాహారం కూడా అందించడం లేదు. ఏవేవో కారణాలతో అంగన్వాడి కార్యకర్త విధులకు హాజరు కావడం లేదు. ఈ విషయమై పత్రికా విలేకరి అంగన్వాడి సెంటర్ ను పరిశీలించగా కేవలం ఐదు ఆరుగురు చిన్నారులు మాత్రమే కనిపించడం గమనార్హం. కాగా హాజరు పట్టికలో మాత్రం 18 మంది విద్యార్థులు నమోదయి ఉండడం ఆలోచించదగ్గ విషయమే అంగన్వాడి కేంద్రానికి భోజనం చేసేందుకు బాలింతలు గృహిణులు. భోజనానికి రాకున్నప్పటికిని హాజరు పట్టికలో మాత్రం వస్తున్నట్టు నమోదు కాబడి ఉండడం గమనార్హం ఇప్పటికైనా ఉన్నతాధికారులు అంగన్వాడీ కేంద్రంపై దృష్టి పెట్టాలని విధులు సక్రమంగా నిర్వహించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# డ్రోన్ ద్వారా మందు పిచికారిని పరిశీలిస్తున్న ఏవో



**సదాశివనగర్ ఆగస్టు21 (ప్రజాజ్యోతి)** మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయానికి సాంకేతికతను జోడించి పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి అన్నారు. గురువారం ఉత్తునూరు శివారులోని అరిగే స్వామి పొలంలో డ్రోన్ ద్వారా మందు పిచికారి చేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు విస్తరణ కార్యక్రమాలు చేపడతమ%శీ%టు న్నామన్నారు. పంట సాగులో మెలకువలు తెలియజేస్తే రైతులకు మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాట్మండీ ప్రభాకర్ రావు, ఏ ఈ ఓ ప్రణీత, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం

## ప్రారంభించిన జిల్లా ఎస్పీ యం రాజేశ్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 22. (ప్రజాజ్యోతి)** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలోని సాక్ష్యాధారాలను సేకరించి నిందితులను గుర్తించడంలో ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం కామారెడ్డి జిల్లా కు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర. జిల్లా పోలీసు కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాల తో రూపోందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని కామారెడ్డి జిల్లా పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి పలు రకాల సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి, డీఎస్పీలు శ్రీనివాస్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ మరియు ఎస్ఐలు, క్లూస్ టీమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం

# కామారెడ్డి జిల్లా అధ్యక్షునికి సన్మానం



**సదాశివనగర్ ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)** ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన రాథోడ్ సురేందర్ ను ఉత్తునూర్ గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్తునూర్ పిఎసిఎస్ చైర్మన్ ఖాట్మండీ ప్రభాకర్ రావు, తాజా మాజీ ఎంపీటీసీ ఖాట్మండీ రాం చంద్రరావు, మెడికల్ వెంకట్రావు, గోగునూరి బాలయ్య, మొగుళ్ళ కార్తీక్, శ్యామ్ రావు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం: టీజీవిపి



**భిక్కనూరు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని తెలంగాణ విద్యార్థి పరిషత్ మండల అధ్యక్షుడు దేవుని భరత్ మాట్లాడుతూ..జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉన్నటువంటి క్రీడా మైదానం ప్రస్తుతం గడ్డి మరియు కలుపు మొక్కలతో నిండిపోయిందని, ఈ కారణంగా క్రీడాకారులు క్రీడలు ప్రాక్టీస్ చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పరుగు పందెం, కబడ్డీ, వాలీబాల్ మొదలైన క్రీడలు ఆడుకోవడానికి ఇబ్బందికరంగా ఉందని, కావున గ్రామపంచాయతీ కార్యదర్శి వెంటనే ఈ సమస్యపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ విజయసాగర్, నవీన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడలకు బిక్కనూర్ విద్యార్థులు ఎంపిక



**బిక్కనూరు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 19/8/2025 రోజున హైదరాబాదులోని ఆలే నరేంద్ర స్టేడియం గౌలిపురా లో రాష్ట్రస్థాయి టగ్ ఆఫ్ వార్ (తాడు యుద్ధం) పోటీలు నిర్వహించడం జరిగింది .తెలంగాణ రాష్ట్ర టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ వారు ఇట్టి పోటీలను నిర్వహించడం జరిగింది .ఇందులో మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు%ఖ%/17 బాలుర విభాగం లో పదవ తరగతి చదువుతున్న జి సంతోష్ బి సుశాంత్ %ఖ%/15 బాలుర విభాగంలో 8వ తరగతి చదువుతున్న బి మహేష్, డి రామ్ చరణ్ అను నలుగురు విద్యార్థులు జాతీయస్థాయి టగ్ ఆఫ్ వార్ క్రీడల్లో పాల్గొనుటకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం జరిగింది.వీరు మహారాష్ట్రలోని షిరిడి నగరంలో 23/08 /2025 నుండి 28/ 08 /2025 వరకు జాతీయస్థాయి పోటీలు నిర్వహించబడతాయి.మన పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు .నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడానికి కృషి .చేసిన పిడి నరసింహారెడ్డి ని ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది. ఈ విషయాన్ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహారెడ్డి మండల విద్యాధికారికి తెలియజేయడం జరిగింది.

# నానో యూరియాతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

## – మండల వ్యవసాయ అధికారి కె ప్రజాపతి



**సదాశివనగర్ ఆగస్టు21 (ప్రజాజ్యోతి)** రైతుల ఆదాయానికి ఊతం సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో య ూ ర ి య ా న ు ప్రవేశపెట్టడం ద్వారా రైతుల ఖర్చులను తగ్గించి, పంట దిగుబడులను పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహద పడుతుందని మండల వ్యవసాయ అధికారి కె. ప్రజాప్రతి తెలిపారు. 500 మిల్లీలీటర్ల నానో యూరియా బాటిల్ 45 కిలోల సాంప్రదాయ యూరియా బస్తాకు సమానం. ఇది మొక్కలకు నత్రజనిని మరింత సమర్థవంతంగా అందిస్తుంది, తద్వారా యూరియా వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.నానో యూరియా వాడకం వల్ల పంట దిగుబడులు 8% వరకు పెరిగే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది మొక్కల కిరణజన్య సంయోగక్రియను మెరుగుపరుస్తుంది మరియు వేరు వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

సాంప్రదాయ యూరియా బస్తా ధరతో పోలిస్తే నానో యూరియా బాటిల్ తక్కువ ధరకే లభిస్తుంది, ఇది రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. రవాణా మరియు నిల్వ ఖర్చులు కూడా తగ్గుతాయి. నానో యూరియా నేల, గాలి మరియు నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది. యూరియా లీచింగ్ (నేలలోకి ఇంకిపోవడం) మరియు వాయువులుగా మారడం వల్ల కలిగే నష్టాలను నివారించడం ద్వారా పర్యావరణ పాదముద్రను తగ్గిస్తుంది. నానో యూరియాను నీటిలో కలిపి ఆకులపై పిచికారీ చేయవచ్చు. ఇది రైతులు సులభంగా ఉపయోగించగలదు మరియు శ్రమను తగ్గిస్తుంది. మొక్కలు అవసరమైన నత్రజనిని నేరుగా ఆకుల ద్వారా గ్రహించుకుంటాయి. నానో కణాలు మొక్క కణాలలోకి సులభంగా ప్రవేశించి, మొక్క ఎదుగుదల మరియు అభివృద్ధికి అవసరమైన నత్రజనిని అందిస్తాయి. నానో యూరియా వినియోగంపై రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండడమే కాకుండా స్థిరమైన మరియు పర్యావరణ రహిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతులు ఈ వినూత్న ఎరువులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని కోరారు.

# ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారి తనిఖీ





**గాంధారి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో గురువారం నాడు వ్యవసాయ అధికారి రాజలింగం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాల రిజిస్టర్లను, స్టాక్ బ్యాలెన్స్ రిపోర్ట్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఎరువులు విక్రయించాలని దుకాణ యజమానులను ఆయన హెచ్చరించారు. అనంతరం, దుర్గం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించి, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు.

# దోమల నివారణకు మందు పిచికారి



**కమ్మర్ పల్లి ఆగస్టు 21,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం కోన సముందర్ గ్రామంలో గురువారం రోజున ప్రజల ఆరోగ్య దృష్ట్యా దోమల నివారణకై గ్రామంలో లో వీధి వీధిన దోమల మందు స్ప్రే చేసినట్లు ఎంపీవో సదా శివ్ తెలిపారు.

# అభివృద్ధి లక్ష్యంగా మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్,** ఇందల్వాయి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో అభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, మండలంలో నాలుగు అంగన్వాడి కేంద్రాలను. సాంక్షన్ చేయించి ఇచ్చిన మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ అనంతరం మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ మాట్లాడుతూ వెనుకబడ్డ గ్రామాలను ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు, మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక సంక్షేమ పథకాలు. ఇందిరమ్మ ఇల్లు. వృద్ధాప్యం పింఛన్లు. వికలాంగుల పింఛన్లు రైతుబిమాని రైతు భరోసా అని మన సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న పనులు వెనుకబడిన తరగతుల వారికి సహాయపడుతుందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా పేద నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం. ప్రభుత్వం లక్ష్యంగా తీసుకున్నదని ఆయన అన్నారు బాగుపడాలంటే గ్రామాలు బాగుపడాలంటే. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన గుర్తు చేశారు. చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కొందరు పనిగట్టుకుని దుమ్మెత్తి పోస్తున్నారని. ఆయన గుర్తు చేశారు మండలంలో ఏ సమస్య ఉన్న ముందు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గుర్తుకొస్తాడని ఆయన అన్నారు ఆయన చెరువతో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, కొందరు ఓర్వలేక పనిగట్టుకొని ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారని ఆయన అన్నారు. ఇకనైనా కళ్ళు తెరుచుకొని అభివృద్ధిని చూడాలని నవీన్ అన్నారు

# హాస కొత్తూరులో దోమల నివారణకు మందు పిచికారి



**కమ్మర్‌పల్లి ఆగస్టు 21,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం హస కొత్తూరు గ్రామంలో డెంగ్యూ కేసు నమోదైన ఇంటి పరిసరాలు చుట్టు పరిసర ప్రాంతాలలో థెమిఫోస్ స్ప్రే చేయడం జరిగింది. పారిశుధ్య పనులు చేయడం జరుగుతుంది. బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ఎంపీవో సదా శివ్, గ్రా. పం. పారిశుధ్య సిబ్బంది మరియు హెల్త్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## 21 సంవత్సరాలనుండి మట్టి గణపతులను పంపిణి చేస్తున్న గజ్వేల్‌లోని శ్రీరామకోటి భక్త సమాజం

- మట్టి విగ్రహాలనే వాడాలని ప్రచారాన్ని నిర్వహిస్తున్న సంస్థ
- ప్లాస్టరప్ ప్యారీస్‌తో పర్యావరణానికి కీడు కలుగును
- రామకోటి రామరాజు భక్తి సేవను అభినందిస్తున్న భక్తులు





**గజ్వేల్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని రామకోటి సంస్థ గత 21 సంవత్సరాలనుండి నిర్విరామంగా మట్టి గణపతుల పంపిణి చేస్తున్నారు. మట్టి గణపతులను వాడి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భక్తుల సమావేశంలో మాట్లాడుతూ గత 21 సంవత్సరాలనుండి నిర్విరామంగా మట్టి గణపతుల మీద ప్రచారాన్ని నిర్వహించి అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజించాలన్నారు. ప్లాస్టరప్ ప్యారిస్ట్ తో చేయబడ్డ గణపతులను వాడడం వల్ల చాలా ప్రమాదం ఉందన్నారు. నిమజ్జనం చేసే సమయంలో నీటిలో ఉన్నటువంటి చేపలు, ఇతర జీవరాసులకు, మరియు పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. మొదటి పూజలు అందుకునే వినాయకుడు మన విఘ్నాలన్ని తొలగించి శుభాలు కలగజేస్తాడన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

- తొగుట సిఐ లతీఫ్ - ఎస్సై రవి కాంతారావు



**తొగుట ఆగస్టు 21 (ప్రజా జ్యోతి ):** మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో గణేష్ ఉత్సవాల పై అవగాహన సదస్సును స్థానిక ఎస్సై రవికాంత్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ లతీఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనను జరగకుండా నిర్వహించాలని అవగాహన కల్పించారు. గణేష్ మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతిని తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల పోర్టల్ లో ఆర్గనైజర్ల వివరాలను నమోదు చేసి లాగిన్ అవ్వాలని సూచించారు. ప్రతి మండపానికి విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సూచించిన విధంగా విద్యుత్ ను వినియోగించుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద ఆర్గనైజర్లు తప్పకుండా 11 రోజులు ఉండాలని అన్నారు. కచ్చితంగా 11 రోజులలో వినాయక నిమజ్జనాలు పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. వినాయక నిమజ్జనంలో అనుభవజ్ఞులైన వారు మాత్రమే పాల్గొని చెరువులలో నిమజ్జనం చేయాలని సూచనలు చేశారు. వినాయక మండపాలకు మద్యం సేవించి వెళ్లకూడదని ప్రజలకు సూచించారు. గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, కానిస్టేబుల్స్ పరమేశ్వర్,భరత్, నాగరాజు, బాలకృష్ణ, ఉమ, మానస, మండలంలోని వివిధ గ్రామాల గణపతి మండపాల నిర్వాహకులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి





**తొగుట ఆగస్టు 21( ప్రజా జ్యోతి ):** బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. మండలం లోని వెంకట్రావుపేట కు చెందిన ఓలపు శ్యామవ్వ అనారోగ్యం తొ మరణించగా ఆమె మృత దేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తనవంతుగా రూ 2500 ఆర్థిక సహాయం అందించారు. శ్యామవ్వ భర్త దశరథం, పెద్ద కుమారుడు శివకోటి లు సైతం అనారోగ్యం తో మరణించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో బి ఆర్ ఎస్ నాయకులు బందారు స్వామి గౌడ్,, పులిగారి లక్ష్మణ్, సుతారి రాంబాబు, జహంగీర్, కంకణాల స్వామి తదితరులు ఉన్నారు.

## 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కో-ఆర్డినేషన్ సమావేశం

- స్కూల్ గేమ్స్‌ను మండల స్థాయిలో ఘనంగా నిర్వహించాలి
- ఎంఈఓ గజ్జల కనకరాజు



**రాయపోల్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి.** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలస్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కో ఆర్డినేషన్ సమావేశం గురువారం దౌల్తాబాద్ లో ఏర్పాటు చేశారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దౌల్తాబాద్ మండల విద్యాధికారి మరియు ఫిజికల్ డైరెక్టర్ విష్ణు ఆధ్వర్యంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ సమావేశం మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ గేమ్స్ విజయవంతంగా నిర్వహించాలని విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని అందించాలని మండల విద్యాధికారి గజ్జల కనకరాజు అన్నారు. ఆగస్టు 25,26,మరియు 28 తేదీలలో ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ ఆటలు నిర్వహించడం జరుగుతుంది స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కి వేదిక ఎంజేపీ గురుకుల పాఠశాల లింగరాజ్ పల్లి మరియు బాలుర ఉన్నత పాఠశాల దౌల్తాబాద్. ఈ క్రీడోత్సవాల్లో అండర్ -14,అండర్ -17 బాల బాలికలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజె పి గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సాయి కృష్ణ. ఉపాధ్యాయులు సురేష్,రవీందర్, మోహన్, అరుణ్,అనిత, ప్రత్యుష, చంద్రం పాల్గొన్నారు.

## మెదక్ వరకు త్వరలో రెండు లైన్ల రహదారి వైభవం

- నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 21** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంనుండి మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి మోక్షం కలుగుతుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి గురువారం నాడు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సుపరిచితంగా రెండు సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంలో మెదక్ నుండి వెల్దుర్తి వరకు రెండు వరుసల రహదారి త్వరలో నిర్మాణ పనులు చేపడతామని ఆయన అన్నారు. ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్న విషయం కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానానికి తాను తెలియజేశానని, దానికి ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరలో మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించి పనుల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి వెల్దుర్తి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి పిషరెన్ మెన్ కార్యదర్శి తలారి మల్లేశం తలారి అన్వేష్ సొసైటీ మాజీడైరెక్టర్ పోతిరెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నానో ఏరియా వాడకంపై రైతులకు అవగాహన

- వ్యవసాయ శాఖ ఏడిఏ బాబు నాయక్ - క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన



**రాయపోల్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి.** యూరియా వాడకని తగ్గించి నానో ఏరియా వాడాలని గజ్వేల్ వ్యవసాయ శాఖ ఏడిఏ బాబు నాయక్ రైతులకు సూచించారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో గూని లక్ష్మీ పంట ప్రత్తి పంటపై నానో యూరియా పిచికారి చేసి నానో యూరియావాడకం పై ప్రయోజనాల గురించి రైతులకు క్రింది విధంగా వివరించారు.

**నానో యూరియా యొక్క అంశాలు**

1. ప్రయోజనాలు:
- నైట్రోజన్ వినియోగ సామర్థ్యంను గణనీయంగా పెంచుతుంది.
- మొక్కల పెరుగుదల, ధారాళమైన దిగుబడి, మరియు నాణ్యతను మెరుగుపరుస్తుంది.
- సాధారణ యూరియాపై ఆధారాన్ని తగ్గించి, వ్యయాన్ని తగ్గిస్తుంది.
- పర్యావరణహితం %-% నైట్రోజన్ లీచింగ్ తగ్గి మట్టి మరియు నీటి కాలుష్యం తగ్గుతుంది.

2. వినియోగ విధానం:
- ప్రధాన పంట దశల్లో వాడితే మెరుగైన ఫలితాలు అందుతాయి (ఉదాహరణకు: తొలకరి, పుష్పించు దశ).
- మోతాదు: 1 లీటర్ నీటికి 2 నుంచి 4 మిల్లీ లీటర్లు స్ప్రే చేయాలి.
- ప్రతి పంట కాలంలో 2 సార్లు ఉపయోగించడం ఉత్తమం.

3. అనుకూల పంటలు:
- వరి, గోధుమ, పత్తి, మక్కజొన్న, కూరగాయలు, పప్పుదినుసులు, నూనె గింజల పంటలు.

4. అదనపు సమాచారం:
- 500 మిల్లీ బాటిల్ రూపంలో అందుబాటులో ఉంది %-% ఇది ఒక యూరియా బస్తాకు సమానం.
- వ్యవసాయ రంగం నుండి వచ్చే హరిత గృహ వాయువుల ఉద్గారాలు తగ్గించడంలో సహాయపడుతుంది.

అని వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎముల యాదగిరి



**రాయపోల్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎముల యాదగిరి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం పోరాటాల త్యాగాల చరిత్ర అని, 1969 తొలిదశ ఉద్యమంలో 369 మంది, మలిదశ ఉద్యమంలో 1200 మంది రాష్ట్ర సాధనలో అమరులయ్యారన్నారు. అమరవీరుల త్యాగ ఫలితంగా సిద్ధించిన రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు చిత్రమైపోయాయన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు హామీలు ఇచ్చిందన్నారు. ఆ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాలలో ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. నెలకు 30 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. మలిదశ ఉద్యమంలో అమరులైన 1200 మంది ఉద్యమకారులలో సగం మందికే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది లక్షల ఆర్థిక సాయం చేసిందని, మిగతా ఉద్యమకారులకు ఆర్థిక, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. 100 ఎకరాలలో అమరవీరుల స్మృతివనం ఏర్పాటు చేయాలన్నారు. అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు 50 శాతం సబ్సిడీతో కూడిన కోటి రూపాయల వ్యాపార నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలన్నారు. రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించి సాంస్కృతిక పాలసీని ప్రకటించాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో అమరవీరులకు గుర్తుగా స్మారక భవనం నిర్మించాలన్నారు. ఉద్యమకారులకు 20 లక్షల సామాన్య ప్రమాద బీమా సహకారం కల్పించాలన్నారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలలక్ష్మి, లింగారెడ్డి, చిత్తార, దోసల ధనలక్ష్మి, ప్రశాంత్, కాసారం కృష్ణగౌడ్, జర్నలిస్ట్ పుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు సమగ్ర వికాస సోపానాలు..

అనంతసాగర్‌లో రెండు పుస్తకాల ఆవిష్కరణ





**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 21** ప్రతి గ్రామానికి ఒక చరిత్ర ఉంటుందని,అలాంటి చరిత్రను లిఖించి,పుస్తక రూపంలోకి తెచ్చి భావితరాలకు అందించాలని,అందుకు బాలలు సాహిత్య అభిరుచి పెంపొందించుకుని రచనలు చేయాలని, బాలల రచనలు ముద్రించడానికి చిల్డ్రన్ అకాడమీ సహాయం చేస్తుందని, ఉపాధ్యాయులు బాల సాహిత్యాన్ని ప్రోత్సహించాలని,రేపటి సమాజానికి ఉత్తమ పౌరులను అందించేది సాహిత్యమే నని, విద్యార్థులు ఎక్కువగా పుస్తకాలు చదవాలని, గ్రంథాలయము ను సద్వినియోగం చేసుకోవాలని బాల చెలిమి,దక్కన్ ల్యాండ్ సంపాదకులు మణికొండ వేదకుమార్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలంలోని అనంత సాగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వ్రాసిన "అనంత సాగర్ అక్షర కెరటాలు "అనే బాలల కథల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు ఆచార్యులు డా.రఘు ఏడవ తరగతి విద్యార్థి బి.విశ్వతేజ వ్రాసిన "విశ్వతేజం " కథల పుస్తకాన్ని ఆవిష్కరించి " విద్యార్థులు చిన్న వయసులోనే కథలు వ్రాయడం అద్భుతమని,అది విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపయోగపడుతుందని, కథలు మన జీవన వికాసానికి సోపానాలు అని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కోట జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భైతి దుర్గయ్య సంపాదకత్వంలో రూపొందించిన పుస్తకాల ఆవిష్కరణ అనంతరం పాఠశాలలో బాల చెలిమి గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పాఠశాలకు వందకు పైగా పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీ వేత్త గరిపెల్లి అశోక్,కథల తాతయ్య రాజమౌళి,తోట మధుసూదన్, గ్రామస్తులు ధర్మయ్య, కిష్టారెడ్డి, బాబయ్య, ఉపాధ్యాయులు శ్రీదేవి, సమ్మయ్య, నరేష్, దుర్గయ్య, పర్షరాములు, బాల చెలిమి ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు, సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ సేవ సంఘం యువజన ప్రధాన కార్యదర్శిగా దేశాయిపేట నాగరాజు శర్మ

- హర్షం వ్యక్తం చేసిన జిల్లా బ్రాహ్మణ సంఘం - నమ్మకాన్ని వమ్ము చేయను
- రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శినాగరాజు శర్మ






**మెదక్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 21:** బ్రాహ్మణ సభ్యుల సమక్షంలో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా మెదక్ జిల్లా మెదక్ పట్టణానికి చెందిన దేశాయిపేట నాగరాజు శర్మ (సీనియర్ పాత్రికేయులు ) ను రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా ప్రకటించడం పట్ల జిల్లా బ్రాహ్మణ సంఘం హర్షం వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్రా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా చింత గుట్ట లోని డి యస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉమ్మడి పది జిల్లాల నుండి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ రాష్ట్ర బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య కార్యవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్రా బ్రాహ్మణ సేవ సమాఖ్య చెర్మన్ జగన్మోహన్ శర్మ , రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రామేశ్వర రావు , ప్రధాన కార్యదర్శి వైద్య ప్రభాకర్ శర్మ ,మెదక్ జిల్లా అధ్యక్షులు శలాక రాజన్న .. ఇలా పది జిల్లా ల నుండి వచ్చిన అధ్యక్ష కార్యదర్శులు , బ్రాహ్మణ సభ్యుల సమక్షంలో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా మెదక్ జిల్లా మెదక్ పట్టణానికి చెందిన దేశాయిపేట నాగరాజు శర్మ (సీనియర్ పాత్రికేయులు ) ను రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు. నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యత అప్పగించిన చెర్మన్ జగన్ అన్నకు ,రాష్ట్ర అధ్యక్షులు రామన్నాకు ,వైద్య ప్రభాకర్ అన్న కు , జిల్లా అధ్యక్షులు శలాక రాజన్నకు రాష్ట్రా బ్రాహ్మణ కుటుంబ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కొత్త సంస్కరణలు తీసుక వచ్చి మన బ్రాహ్మణ యువతి యువకులకు అండగా ఉంటూ ... యువజన విభగంలో మన వాళ్ళను ముందుకు నడిపేందుకు నా సాయ శక్తులా కృషి చేస్తానని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి నాగరాజు శర్మ తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా నేడే పనుల జాతర

- 492 పంచాయతీలలో ఘనంగా నిర్వహణ
- పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు కానీ వాటికీ శంకుస్థాపనలు
- శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేత
- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాసరావు



**మెదక్( ప్రజాజ్యోతి),21 ఆగస్టు :** పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్, గ్రామీణ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టబోయే పనులు ఏకకాలంలో అన్ని గ్రామాలలో ప్రారంభించడం అనే వినూత్న కార్యక్రమంలను ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు. పనుల జాతరలో భాగంగా తేదీ. 22 న శుక్రవారం నాడు కొత్త పనులను ప్రారంభించడానికి ముఖ్యంగా పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫామ్ షెడ్లు, పొలం బాటలు, గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, గ్రామీణ రహదారులు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా చేనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, పాల్గొంటారని, ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా సంబంధించిన ఆయన సూచించారు.

## దిగజారుతున్న మీడియా విలువలను పరిరక్షించుకోవాలి

- జర్నలిస్టులు మీడియా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం





**షాద్ నగర్,ఆగస్టు 21(ప్రజాజ్యోతి) :** సమాజంలో దిగజారుతున్న మీడియా విలువలను పరిరక్షించుకునేందుకు జర్నలిస్టులందరూ ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని టియుడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్ లో టీయూడబ్ల్యూజే ఐజేయు షాద్ నగర్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మఫిషియల్ కమిటీ చైర్మన్ గుడుపల్లి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీంలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ పడిపోతున్న మీడియా విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందని అన్నారు. సమాజంలో సోషల్ మీడియా వినియోగం ఎక్కువగా పెరిగిపోవడం వల్లనే మీడియాపై విలువలు తగ్గుతున్నాయని వివరించారు. సమాజంలో నాలుగవ స్తంభంగా ఉన్న జర్నలిజాన్ని కాపాడుకునేందుకు కృషి చేయాలని సూచించారు. మీడియా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుందని. ప్రస్తుతం మీడియాలో విప్లవాత్మక మార్పులు వస్తున్నా యని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టులు మీడియా చట్టా లపై అవగాహన పెంచుకోవాలన్నారు. జర్నలిస్టుల చట్టా లకై ప్రెస్ అకాడమీ ఆఫ్ ఇండియా ట్రిబ్యూనల్‌గా పని చేస్తుందన్నారు. ఇది సుప్రీంకోర్టు అథారిటీలో పని చేస్తుంద న్నారు. మీడియా సమాచారాన్ని సేకరించటతో పాటు వ్యవస్థలో వినోదాన్ని ఆనందాన్ని పంచటంలో ప్రజల అవసరాలను తీర్చేదిగా ఉండాలని వ్యాఖ్యనించారు. సమాజంలో ఎవరి మనోభావాలు దెబ్బతీసే విధంగా వార్తలు ఉండవద్దని సూచించారు. ప్రజా అవసరాలను తీర్చే విధంగా జర్నలిస్టులు పనిచేయాలనీ సూచించారు. రానున్న రోజుల్లో జర్నలిస్టుల సంక్షేమానికి మీడియా అకాడమీ పాటు పడుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రతకు పాటు పడుతుందన్నారు. ప్రజల ఆదరణ, గుర్తింపుతోనే జర్నలిస్టులకు రక్షణ కవచ మన్నారు. మీడియా ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు. ప్రజా సమస్యలను, వాస్తవాలను ప్రతిబింబించే విధంగా వార్తలు ఉండాల న్నారు. సమాజంలో ఏవర్గాం మనోభావాలను దెబ్బతీ యవద్దన్నారు. దాటు తుందని, స్వీయ నియంత్రణ మనమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. సోషల్ మీడియా వేగంగా విస్తరిస్తుం దని, కొన్ని పర్యాయాలు హద్దులు దాటి ప్రవరిస్తుందన్నారు. సోషల్ మీడియాకు ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేదన్నారు. సోషల్ మీడి యాను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాలను తీసుకొచ్చే ఆలోచనలో ఉందని వివరించారు. వాస్తవాలను చెప్పటమే జర్నలిస్టులకు రక్షణ.. ప్రజలకు ప్రయోజనాకరంగా ఉంటుందనీ అన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చేందుకు కొత్త మార్గదర్శకాలు రూ పొందుతున్నాయని, త్వరలోనే కార్య రూపం దాల్చనుందన్నారు. జర్నలిస్టు ల సంక్షేమం, రక్షణ కోసం మీడియా అకాడమీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

**అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు వస్తాయి**
**- టీయూడబ్ల్యూజే(ఐజేయు) మఫిషియల్ కమిటీ కన్వీనర్ జి. శ్రీనివాస్**

అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డుల తోపాటు ఇండ్ల స్థలాలు త్వరలోనే వస్తాయని మఫిషియల్ కమిటీ కన్వీనర్ జీ శ్రీనివాస్ వివరించారు. త్వరలోనే హెల్త్ కార్డుల జారీపై విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వంపై మీడియా అకాడమీ ఇప్పటికే పలుమార్లు ఒత్తిడి తీసుకువచ్చిందని వివరించారు. మీడియా విలువలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా అందుబాటులోకి రావడంతోనే నిజమైన జర్నలిస్టులకు గుర్తింపు అనేది లేకుండా పోతున్న మాట వాస్తవమని తెలిపారు. కొంతమంది తమ స్వార్థ పనుల కోసం మీడియాను అడ్డం పెట్టుకొని ఇస్తా రీతిన వ్యవహరిస్తున్నారని, అలాంటి వారికి రోజులు దగ్గర పడ్డాయని విషయాన్ని గ్రహించాలని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య మీడియా వారధిగా పని చేయాలే తప్ప విమర్శలకు ఎప్పుడు తావివ్వరాదని సూచించారు. ఐక్యంగా ఉండి పోరాటాలు చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

**దేశంలోనే అతిపెద్ద యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐ జే యు)**
**ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం**

దేశంలోనే అతిపెద్ద యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు) అన్న విషయాన్ని ప్రతి జర్నలిస్టు గుర్తుంచుకోవాలని ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం సూచించారు. ఇలాంటి యూనియన్ ముందు ఎన్నో యూనియన్లు వచ్చి వెళ్లిపోయాయే తప్ప ఎక్కడ కూడా నిలువ లేవని గుర్తు చేశారు. గ్రామీణ స్థాయి విలేకరుల నుండి జిల్లా స్థాయి విలేకరుల వరకు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు) అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. జర్నలిస్టుల అభ్యున్నతి కోసం పాటుపడడమే కాకుండా ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్న యూనియన్ అని గుర్తు చేశారు.

**షాద్ నగర్ డివిజన్ కమిటీ ఎన్నిక :** షాద్ నగర్ ప్రింట్ మీడియా నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రింట్ మీడియా డివిజన్ అధ్యక్షులుగా బూర్గుల ఫణీంద్ర, (మెట్రో ఈవినింగ్) ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్ (ప్రజాదర్బార్), బంగారు మల్లేష్ (ఆంధ్రజ్యోతి చౌదర్ గూడా), సంతోష్ (మన తెలంగాణ నందిగామ), ప్రధాన కార్యదర్శిగా నీరటి శివకుమార్ (అన్స్ ఇండియా షాద్ నగర్), ప్రచార కార్యదర్శిగా శేఖర్ యాదవ్ (ఆంధ్రజ్యోతి కేశంపేట), సంయుక్త కార్యదర్శిలుగా అల్వాల దర్శన్ గౌడ్ (నేటి ప్రభాత సూర్య), ఎం.అనిల్ కుమార్ (ప్రజాపక్షం కొత్తూరు), జగన్ (జై భారత్ న్యూస్ షాద్ నగర్),కోశాధికారిగా శ్రీనివాస్ (నేటి ప్రభాత సూర్య), కార్యవర్గ సభ్యులుగా యాదగిరి(ప్రజాజ్యోతి)సమీ, రవి, కార్తీక్, నూరుద్దీన్ లతోపాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొనియాల భాస్కర్, సంయుక్త కార్యదర్శి దన్నారం రమేష్, ఈసీ మెంబర్ ఇలియాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ యాదవ్, ఎలక్ట్రానిక్ మీడియా షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి ఫయాజ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జర్నలిస్టులు విష్ణు, రాజు, కాజా సోయల్, రియాజ్, సాబీర్, శేఖర్, శ్రీకాంత్, సంతోష్ కుమార్, శంకర్, సంపత్ కుమార్ మల్లికార్జున్, శివకుమార్, రజాక్, శ్రావణ్ కుమార్ గౌడ్, నాగరాజు, ఎండి సలీం, శ్రీనివాస్, రమేష్, కిరణ్ కుమార్, వెంకటేష్ గౌడ్, రత్నం, గణేష్ లు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తులను బీసీ D నుండి A లోకి చేర్చాలి





**కొడంగల్ ఆగస్టు 20 ప్రజాజ్యోతి :** బుధవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముదిరాజ్ నాయకులు అంబేద్కర్ కు పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ముదిరాజ్ కులస్తులను బిసి డీ నుండి బిసి ఏలో చేర్చాలని నినాదాలు చేశారు. అనంతరం తెలుగు వాడ ముదిరాజ్ భవన్ లో కొడంగల్ నియోజకవర్గంలోని, ముదిరాజ్ నాయకులు, సభ్యులు సమావేశం నిర్వహించారు. సమావేశంలో మడిగె శీను ముదిరాజ్, జగతి అశోక్ ముదిరాజ్‌లు మాట్లాడుతూ బిసి డి నుండి ఏ లోకి, మార్చడంలో కీలకంగా ఉన్న జీవో 15 అమలు చేయాలని, కామారెడ్డి డిక్లరేషన్‌లో, సీఎం, రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ 15 రోజులలో ముదిరాజ్ కులస్తులకు సానుకూలంగా రిపోర్టు ప్రభుత్వానికి ఇవ్వాలని, మరియు, మత్స్యకారులకు 50 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికి, పేన్షన్ అమలు చేయాలని, ముదిరాజు కార్పొరేషన్‌కి 1000 కోట్లు కేటాయించాలని, స్థానిక సంస్థల్లో జనాభా దామాషా ప్రకారం ముదిరాజులకు టికెట్లు కేటాయించి సముచిత స్థానం కల్పించాలనిలే నిపక్షంలో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున, నిరసన కార్యక్రమాలు, రాస్తారోకోలు, ర్యాలీలతో కొడంగల్ నుండే, ప్రారంభిస్తామని సమావేశంలో మాట్లాడారు, ఈ కార్యక్రమంలో, ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య, ముదిరాజ్ తాలూకా యూత్ అధ్యక్షులు, బాలరాజ్, ముదిరాజ్ మండలాధ్యక్షులు, గుండుగారి తిరుపతయ్య, తోక ఆశప్ప,%లిని% జెడ్పిటిసి మైపాల్, అడ్వకేట్ వెంకటయ్య, ముదిరాజ్ నాయకులు, అంజయ్య, బొంబాయి రాములు, శివరాజ్, ముదిగిండ్ల హనుమంతు, శేఖర్ రిపోర్టర్, సాయిరాజ్ రిపోర్టర్, చంద్రబాబు, సురేష్ రాజ్, హకీంపేట్ వెంకటయ్య, నర్సింలు, జీడి మల్లేష్, శ్రీనివాస్, నారాయణ, టిఆర్ఎస్ వివిధ గ్రామాల నుండి ముదిరాజులు మచ్చ సహకార సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, ముదిరాజ్ కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాలాల్‌ను ఆకస్మికంగా తనిఖీ



**యాలాల్ ఆగస్టు 21 ప్రజాజ్యోతి :** ఆసుపత్రిలో ఉన్న అన్ని రకాల రిజిష్టర్స్ రికార్డులను తనిఖీ చేశారు. వర్షాలు ఎక్కువగా కురుస్తుండటం వల్ల సీజనల్ వ్యాదులపట్ల ఆరోగ్య ఉపకేంద్ర సిబ్బంది ఏ ఎన్ ఎం అప్రమత్తంగా ఉండాలని, అలాగే ప్రతిరోజూ ఆశ కార్యకర్తలు ఫీవర్ సర్వే చెయ్యాలని తెలిపారు. మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా టైఫాయిడ్ మొదలగు వ్యాధుల పట్ల ఏ మాత్రం అనుమానం కలిగిన వెంటనే, సూపర్వైజర్ సిబ్బందికి తగు సమాచారం అందించాలని సూచించారు. సూపర్వైజర్ సిబ్బందికి సమాచారం అందిన వెంటనే వారు క్షేత్ర స్థాయి పర్యటనలు జరిపి వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో ప్రతి రూమ్ కలియ తిరుగుతూ పలు సూచనలు చేశారు. ల్యాబ్ లో ప్రజలకు ఎన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని లాబ్ టెక్నీషియన్ భారతిని అడుగగా 154 రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. డెలివరీ రూమ్ ను కూడా పరీక్షించి దీనిని వాడుకలోకి తీసుకురావాలని కాన్పులు ఇక్కడే చెయ్యాలని తెలిపారు. అప్పుడే ఆసుపత్రికి దగ్గు దమ్ముతో వచ్చిన 70 %గి% పేషెంట్ ను స్వయంగా డి ఎం హెచ్ ఓ పరీక్షించి టీబీ పరీక్షలు చేయాలని లాబ్ టెక్నీషియన్ భారతిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ స్రవంతి పి హెచ్ ఎన్విజయ సుశీల సూపర్వైజర్ శోభారాణి ఏఎన్ఎం శ్రీదేవి జగదీశ్వరీ సంగీత శశికళమొదలగువారు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్**



**శేరిలింగంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** ఇ నెలలో జరగనున్న గణేష్ ఉత్సవాలతో పాటు నిమజ్జనానికి అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ముందస్తు పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలని ఎటువంటి పొరపాట్లు అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీ వారితో మరియు జోనల్ కి సంబంధించిన అధికారులతో మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ సహా పలు విభాగాలకు చెందిన అధికారులతో కలిసి గణేష్ ప్రిపరేడెన్స్ మీటింగ్ నిర్వహించి మల్కం చెరువు,గోపి చెరువు, నల్లగండ్ల చెరువు, రాయ సముద్రం చెరువు, సాకి చెరువు,గంగారం చెరువు, గౌతమ్ బేబీ పాండ్, కడియం కుంట,దుర్గం చెరువుతోపాటు ప్రధాన ,అంతర్గత రహదారులను శుభ్రపరచాలని ఆయా విభాగాల నడుమ ఎటువంటి సమన్వయ లోపం లేకుండా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని, ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణను అత్యంత పకడ్బందీగా చేపట్టాలన్నారు. వినాయక ప్రతిమల నిమజ్జనానికి బేబీ పాండ్లకు సిద్ధం చేయాలని,వాటిల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ముందస్తుగా తొలగించి సంసిద్ధం చేయాలని సూచించారు. శోభాయాత్రలు జరిగే ప్రాంతాలలో రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని,పాండ్ల వద్ద విద్యుత్ దీపాలు, సానిటేషన్ సహా అనుబంధ అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చెరువుల పరిరక్షణకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని,డెంగ్యూ కేసులు గుర్తించ బడిన ప్రాంతాలలో నివారణ చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ విభాగాన్ని ఆదేశించారు. సీఎస్ఆర్ కింద పచ్చదనం,పార్కుల నిర్వహణకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీలు, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక,ఎంటమాలజీ విభాగాలతో పాటు ఆయా విభాగాల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మెంబర్లు ఉన్నారు.

## ఈబే నూతన కార్యాలయం సిబ్బంది విస్తరణ

**ఏఐ ఆధారిత ఆవిష్కరణలకు, కస్టమర్ ఎక్స్పీరియన్స్ సేవలకై నూతన కార్యాలయం**






**శేరిలింగంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగదారులను విక్రేతలను అనుసాధించే గ్లోబల్ కామర్స్ లీడర్ ఈబే, భారతదేశంలో తన బృందాన్ని విస్తరించడానికి బెంగళూరులో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించినట్లు గురువారం ప్రకటించింది. ఈ కొత్త కార్యాలయం అమెరికాలో ఉన్న సాంకేతిక ఆవిష్కరణల కేంద్రాల మాదిరిగానే, ఈబే వినియోగదారుల కోసం విస్తరించి ఆకర్షణీయ సేవలతో ఈ-కామర్స్ భవిష్యత్తును పునర్నిర్మించడానికి ఒక సాంకేతిక ఆవిష్కరణ కేంద్రంగా పనిచేస్తుంది. ఎంబసీ టెక్ విలేజ్, ఓఆర్ఆర్‌లో ఉన్న ఈబే యొక్క సుమారు 65,000 చదరపు అడుగుల కొత్త కార్యాలయం, టెక్నాలజీ మరియు ఇంజనీరింగ్, ఏఐ/యంఎల్, అప్లైడ్ రీసెర్చ్, ప్రొడక్ట్ డెవలప్మెంట్, ప్రొడక్ట్ మేనేజ్ మెంట్, డేటా అనలిటిక్స్, మరెన్నో విభాగాలను కలిగి ఉంటుంది. భారతదేశంలో మా బృందాన్ని విస్తరించడం ఆనందంగా ఉంది, బెంగళూరులో మా వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చేలా, ఉన్నత సాంకేతిక నైపుణ్యం,పెరుగుతున్న ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ తో కూడిన ప్రతిభావంతుల బేస్‌ను అందిస్తోంది, అని ఈబే సీనియర్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మాజెన్ రావష్డెహ్ అన్నారు. ఈబే యొక్క ఆవిష్కరణ సామర్థ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతులైన బృందాలను శక్తివంతం చేసి, క్లిష్టమైన సమస్యలను సృజనాత్మకత,వేగంతో పరిష్కరిస్తున్నది అని అన్నారు. ఈబే యొక్క ఆవిష్కరణల వ్యూహం,ప్రజలు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే విధానాన్ని మార్చడంపై కేంద్రీకృతమై ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2.4 బిలియన్ లిస్టింగ్స్,దాదాపు మూడు దశాబ్దాల కస్టమర్ అనుభవాలపై ఆధారపడి, ఈబే వినియోగదారులకు వేగంగా, సులభంగా,సహజంగా అనిపించే వ్యక్తిగతీకరించిన కొనుగోలు అనుభవాలను సృష్టిస్తోంది. ఈబే యొక్క సంస్కృతి, ప్రజలను కలపడం.. సమాజాలను నిర్మించడం,అందరికీ ఆర్థిక అవకాశాలు కల్పించడం అనే కంపెనీ డియన్ఏ లక్ష్యంలో ఉంది: సమాజాన్ని శక్తివంతం చేయడం,కొత్తదనాన్ని సృష్టించడం, ప్రభావాన్ని అందించడం, అందరికోసం నైతికతతో వ్యవహరించడం. బెంగళూరులో బలమైన నెట్‌వర్క్ కమ్యూనిటీని నిర్మించడానికి ఈబే స్థానిక ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలు,టెక్నాలజీ పరిశ్రమతో కలిసి పనిచేయాలని యోచిస్తోంది.

## తెలంగాణ ఆర్థిక ప్రణాళికలో అగ్రగామి

**- 94% ముందస్తు ప్రణాళిక,**
**87% లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ పథకాలు**




**శేరిలింగంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ ఇన్సూరెన్స్ అవగాహన కమిటీ ఐఎంఆర్‌బి కాంతార్ కలిసి నిర్వహించిన తాజా అధ్యయనం ప్రకారం,తెలంగాణ ముఖ్యంగా హైదరాబాద్ ప్రాంతం భవిష్యత్ దృష్టి కలిగిన ఆర్థిక అవగాహన మార్కెట్‌గా వెలుగుచూసింది. ఈ అధ్యయనం,దేశవ్యాప్తంగా లైఫ్ ఇన్సూరెన్స్ విస్తరణలో ప్రాంతీయ సమాచారం ఎంత ముఖ్యమో స్పష్టం చేసింది. ఈ డేటా,భారతదేశంలో లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహనను పెంచడానికి ప్రాంతానుసారంగా ప్రత్యేక వ్యూహాలను రూపొందించేందుకు ఉపయోగపడుతుంది. మార్కెటింగ్ డేటా మరియు అనలిటిక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా అగ్రగామి అయిన కాంతర్‌కు,సబ్సే పహ్లే లైఫ్ ఇన్సూరెన్స్ ప్రచారం కోసం వినియోగదారుల మనస్తత్వాన్ని అర్థం చేసుకునే బాధ్యత అప్పగించబడింది. ఈ అధ్యయనం ప్రకారం, తెలంగాణ రాష్ట్రం ప్రణాళికా దృక్పథం, పెట్టుబడుల నియంత్రణ,అధిక లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహనలతో కూడిన అరుదైన సమ్మిళితాన్ని చూపిస్తోంది. అందువల్లే "సబ్సే పహ్లే లైఫ్ ఇన్సూరెన్స్ 2.0 ప్రచారం అమలులో కీలకమైన రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణలో 94% మంది ప్రతిస్పందకులు ముందుగానే ప్రణాళిక వేసుకుని అనూహ్య జీవిత సంఘటనలకు సిద్ధమవ్వడాన్ని ఇష్టపడుతున్నారు. అదనంగా, 87% మంది తమ ఆర్థిక భద్రత పట్ల వాస్తవికమైన ఆశావహమైన దృక్పథాన్ని వ్యక్తం చేశారు. అలాగే, 84% మంది దీర్ఘకాలిక పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నారని, అంతే స్థాయిలో 87% మంది దూకుడుగా సేవింగ్స్ చేసి ముందుగానే రిటైర్ కావాలనే ఆకాంక్షను వెల్లడించారు, ఇది సర్వేలో పాల్గొన్న మెట్రో మార్కెట్లలో అత్యధికం. ఇటీవల ప్రారంభమైన సబ్సే పహ్లే లైఫ్ ఇన్సూరెన్స్ 2.0" ప్రచారం రాష్ట్రంలో ప్రజల్లో లైఫ్ ఇన్సూరెన్స్‌పై నమ్మకాన్ని బలోపేతం చేయడమే కాకుండా, టర్మ్,సేవింగ్స్ ప్లాన్‌ల వంటి కీలక ఉత్పత్తులపై లోతైన అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. నిజజీవిత కథలు మరియు సరళమైన సందేశాల ద్వారా,లైఫ్ ఇన్సూరెన్స్‌ను మరింత దగ్గరగా,అర్థమయ్యేలా, అందుబాటులో ఉంచడమే ఈ ప్రచారం ఉద్దేశ్యం. కమిటీ యొక్క లక్ష్యం భారతీయ పౌరులను కేవలం అవగాహన వద్ద ఆపకుండా, విద్య నుండి రిటైర్మెంట్ వరకు ప్రతి దశలో లైఫ్ ఇన్సూ రెన్స్ ద్వారా ఆర్థిక రక్షణ పొందేలా ప్రణాళికలను అమలు చేయించడం.

## ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేసిన అసిస్టెంట్ కలెక్టర్



**కొడంగల్ ఆగస్టు 20 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ హర్ష చౌదరి ఎరువుల దుకాణాలను బుధవారం తనిఖీ నిర్వహించారు, ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం, సహాయ వ్యవసాయ సంచాలకులు శంకర్ రాథోడ్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు రాథోడ్, శ్రీపతి రెడ్డి లు ఉన్నారు, తనిఖీల్లో భాగంగా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ హర్ష చౌదరి, వైష్ణవి ఏజెన్సీస్ వద్ద నిల్వలను పరిశీలించి, రైతులు అధికంగా నానో యూరియా వినియోగించేల సూచించాలన్నారు. ఇటీవల చోటు చేసుకున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులు పంటలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు, అసిస్టెంట్ కలెక్టర్ దుకాణంలో ఉన్న ఎరువుల స్టాక్‌ను ఈ-పాస్ మెషిన్ లోని రికార్డులతో సరిపోల్చి, గ్రౌండ్ బ్యాలెన్స్ కూడా సరిగ్గా ఉందని ధృవీకరించారు,జిల్లాలో ఎరువుల కొరత లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా జగతి అశోక్ జన్మదిన వేడుకలు



**కొడంగల్ ఆగస్టు 20 ప్రజాజ్యోతి :** బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు జగతి అశోక్ బుధవారం కోడంగల్ లోని మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ నివాసములో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో శాలువా, పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జగతి అశోక్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీములు. ముదిరాజ్ సంఘం నాయకులు తోక ఆశప్ప. లగచర్ల సురేష్. నందారం పవన్. రవీంద్ర చారి. తలారి వెంకట్ ముదిరాజ్. బసవరాజ్ యాదవ్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన యాదగిరి

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన కమిషనర్



**తాండూరు ఆగస్టు 21 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ నూతన కమీషనర్ గా యాదగిరి బాధ్యతలు చేపట్టారు. తదుపరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాండూరు శాసన సభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కమిషనర్ కు ఎమ్మెల్యే సూచించారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

## వికారాబాద్ జిల్లా పైలెట్ ప్రాజెక్టుగా ల్యాండ్ సర్వే

- జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి ఎంరామ్ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** పరిపాలనా సరిహద్దుల డేటాబేస్ (ఏబిడిబి)లో భాగంగా సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో గ్రామ సరిహద్దుల సర్వే నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి ఎం.రామ్ రెడ్డి తెలిపారు. జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా గుర్తించి, వికారాబాద్ జిల్లాలో గల అన్ని గ్రామ సరిహద్దులను సర్వే చేయుట కొరకు నిర్ణయించడమైనదని అన్నారు. జిల్లాలో మొదటిగా వికారాబాద్ మండలంలో గురువారం 21-08-2025 నుండి సర్వే పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

## నరేన్ గార్డెన్‌లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



**శేరిలింగంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 24వ తారీకు ఆదివారం మీయాపూర్ లోని నరేన్ గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అధ్యక్షతన జరగనున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి సన్నాహకంగా అనగా 21/08/2025 న గురువారం ఖాజాగూడ లోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఆదివారం సమావేశం కోసం చర్చించి సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంజమ్మ, దారుగుపల్లి నరేష్, సతీష్ ముదిరాజ్, నాగపూరి అశోక్ యాదవ్, రమేష్ గౌడ్,పరమేష్,శామ్లెట్ శ్రీనివాస్,అలీం, నవాజ్, ఖాదర్ ఖాన్,మక్ బూల్,తాహెర్, బురాన్, బాలమణి, మాధవి, సుగుణ, అజీమ్, లాయక్ ఖాన్,జాకీర్,బాలరాజ్ గౌడ్, అజయ్ గౌడ్, వినోద్ కుమార్, మణి తేజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ఆలయం భవితకు మూలం

: అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 106 డివిజన్‌లోని గోపి నగర్ ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించిన నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం పాఠశాల ఆవరణలో కావలసిన ప్రాథమిక మరమత్తులు,సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సామేల్ కార్తీక్, కాటా నరసింహా గౌడ్, యువజన, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ఆగస్టు 21, (ప్రజాజ్యోతి)

జగిత్యాల అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీ (నూకపల్లి)లో బస్తీ దావకాన, అంగన్వాడి కేంద్రం, ప్రైమరీ స్కూల్ లను ప్రారంభోత్సవం చేసి, 9 లక్షలతో విధి దీపాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్




కుమార్.అంగన్వాడి పిల్లలకు బాలామృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డిఎంహెచ్ఓ ప్రమోద్,జిల్లా సంక్షేమ అధికారీ డా.నరేష్,కమిషనర్ స్పందన, డీఈవో రాములు నాయక్,హౌసింగ్ పీడీ ప్రసాద్,ఎమ్మార్వో రామ్మోహన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, డిఈ ఆనంద్,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,నాయకులు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాజులపల్లిలో ఆరోగ్య శిబిరం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని గాజులపల్లిలో మండల వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణ కోసం రక్తపరీక్షలు నిర్వహించి, 56



మందికి జ్వర పరీక్షలు చేశారు. అంతేకాక గ్రామంలో ఇంటింటికీ జ్వర సర్వే చేపట్టి, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి నిల్వల్లో దోమల లార్వా పెరుగుతాయని, దాంతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంటుందని గ్రామస్తులకు వివరించారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ డి. పద్మ, ఎంఎల్హెచ్పి బి. లక్ష్మీప్రసన్న, ఏఎన్ఎం స్వప్నాదేవి, పంచాయతీ కార్యదర్శి హరిందర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు సునీత, శాంతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన మహిళా మోర్చా నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):



నారాయణపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ జిల్లా పరిషత్ పాఠశాలను గురువారం జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి దుంపెన స్రవంతి, మండల మహిళా మోర్చా కార్యదర్శి చింతల లహరి సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని భోజన వసతి గృహాలను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

## ఎల్లారెడ్డిపేటలో వాహనాల తనిఖీ

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):

రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల



కేంద్రంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో రిక్షా వాహనదారులకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వాహనం వెంట ఉంచుకోవాలని సూచించారు. లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నప్పుడే బీమా సౌకర్యం లభిస్తుందని వివరించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి వాహనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు పన్ను (టాక్స్) చెల్లించాలని, లేకపోతే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఒక కారును ఆపి, తెలంగాణ టాక్స్ కట్టకపోవడంతో యజమాని నుండి రూ.50 వేల వరకు పన్ను వసూలు చేసినట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో జిల్లా ఇన్చార్జ్ రవాణా శాఖ అధికారి వంశీధర్, కానిస్టేబుల్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలి

చొప్పదండి, ఆగస్టు 21(ప్రజా జ్యోతి):

సబ్మిషన్ ఆఫ్ మిషన్ ఆఫ్ అగ్రికల్చర్ మెకానైజేషన్ (స్మామ్) క్రింద వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ గురువారం తెలిపారు. రోటవేటర్, బ్యాటరీస్ స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు, గడ్డి చుట్టే యంత్రాలు, పవర్ వీడేర్, ట్రాక్టర్ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతరులకు 40 శాతం సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు. రైతులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ 6వ తేదీ లోపు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

# విద్యను వ్యాపారం చేయొద్దు.. రాజ్యాంగ హక్కు కాపాడండి

## సీనియర్ సిటీజన్, సామాజిక కార్యకర్త బోనగిరి అంజయ్య

జగిత్యాల, ఆగస్ట్21, ప్రజాజ్యోతి

చదువు కొందాం రండి అని ప్రతి తల్లిదండ్రి, ప్రతి కుటుంబం తమ పిల్లల భవిష్యత్తును ఆశగా ఎదురుచూస్తుంది. కానీ ఇవాళ ఆ విద్య ఒక పవిత్ర హక్కు నుంచి వ్యాపార పదార్థంగా మారిపోతోంది. ప్రభుత్వ పాఠశాలలను ఉద్దేశపూర్వకంగా బలహీనపరిచి, అటు ప్రైవేటు పాఠశాలలకే ప్రోత్సాహం ఇస్తున్న ప్రభుత్వాలు ప్రజల ఆశలను తాకట్టు పెడుతున్నాయి. ఫలితంగా పేదలు, మధ్యతరగతి కుటుంబాలు బరువైన ఫీజుల కింద నలుగుతున్నారు. నిజానికి విద్య అనేది మానవ హక్కు, రాజ్యాంగ హామీ, సామాజిక సమానత్వానికి పునాది.భారత రాజ్యాంగం విద్యను ప్రతి ఒక్కరి హక్కుగా గుర్తించింది. జీవన హక్కులో భాగంగా విద్య హక్కును కూడా చేర్చి ఉచిత, తప్పనిసరి విద్యను ఆరేళ్ల నుంచి పద్నాలుగు సంవత్సరాల పిల్లలకు అందించాలి అని స్పష్టంగా పేర్కొంది. ఆర్టికల్ ఇరవై ఒకటి ఎ లోని హామీ ఈ దేశ భవిష్యత్తుకు మూలస్తంభం. ఆర్టికల్ నలభై ఒకటి, నలభై ఐదు, నలభై ఆరు వంటి విధాన మార్గదర్శకాలు రాష్ట్రం విద్యా రంగంలో శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి. ఆర్టికల్ పద్నాలుగు సమానత్వ హక్కును, ఆర్టికల్ పదిహేను వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక రక్షణను కల్పించగా, ఆర్టికల్ ఇరవై తొమ్మిది, ముప్పై మైనారిటీ విద్యాసంస్థలకు ప్రత్యేక హక్కులు కల్పిస్తున్నాయి.ఈ రాజ్యాంగ హామీలను అమలు చేయడానికి ఉచిత మరియు తప్పనిసరి విద్యా హక్కు చట్టం రూపుదిద్దుకుంది. ఆ చట్టం ప్రకారం ప్రతి బాలబాలికకు విద్యను అందించడం రాష్ట్రం బాధ్యత. ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఇరవై ఐదు శాతం సీట్లు పేదలకు ఉచితంగా కేటాయించాలి అని చట్టం స్పష్టంగా చెబుతోంది. కానీ వాస్తవానికి చాలా పాఠశాలలు ఈ నియమాన్ని ఉల్లంఘిస్తూ నడుస్తున్నాయి. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా మాతృభాషలో బోధన, నైపుణ్యాభివృద్ధి, సమగ్ర విద్య ప్రాధాన్యం పొందినప్పటికీ, అమలులో లోపాలు విపరీతంగా ఉన్నాయి.తల్లిదండ్రులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో అధిక ఫీజులు ఒకటి. తల్లిదండ్రుల నుంచి బలవంతంగా వసూళ్లు చేయడం చట్ట విరుద్ధం. జిల్లా విద్యాధికారి, రాష్ట్ర విద్యా నియంత్రణ సంస్థలకు ఫిర్యాదు చేసే అధికారం తల్లిదండ్రులకు ఉంది. అలాగే గుర్తింపు లేకుండా నడుస్తున్నపాఠశాలలుమూసివేయబడాలి. పిల్లలకు గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే ప్రవేశం కల్పించాలి. కులం, మతం, లింగం ఆధారంగా వివక్ష చూపించడం రాజ్యాంగ విరుద్ధం. ఇలాంటి సందర్భాల్లో రాష్ట్ర మానవ



హక్కుల సంఘం, న్యాయస్థానాలు ఆశ్రయించవచ్చు. పేదలకు కేటాయించిన ఇరవై ఐదు శాతం సీట్లు ఇవ్వకుండా మోసం చేస్తున్న పాఠశాలలపై కూడా చర్యలు తీసుకోవాల్సిందే. జిల్లా స్థాయి విద్య హక్కు ఫిర్యాదు కేంద్రాల వద్ద తల్లిదండ్రులు న్యాయం పొందవచ్చు. న్యాయ పరిరక్షణలో భాగంగా హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేయవచ్చు. జాతీయ శిశు హక్కుల పరిరక్షణ సంఘం వద్ద నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం కూడా ఉంది. వినియోగదారుల సంరక్షణ చట్టం కింద విద్యా రంగంలో సేవా లోపం కారణంగా పరిహారం పొందవచ్చు.ఈ విషయమై అనేక కోర్టు తీర్పులు కూడా స్పష్టతనిచ్చాయి. మహారాష్ట్రలోని మహిమా పాఠశాల కేసులో సుప్రీంకోర్టు అధిక ఫీజులు వసూలు చేయడం తల్లిదండ్రులపై భారం వేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ లోని కొంతమంది పాఠశాలలపై ఇరవై ఐదు శాతం సీట్లు ఇవ్వకపోవడం పై హైకోర్టు కఠిన ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో గుర్తింపు లేని పాఠశాలలను మూసివేయమని కూడా న్యాయస్థానాలు పలుమార్లు తీర్పులు వెలువరించాయి. నిజానికి విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం కాదు, అది మనిషి ఆత్మవికాసానికి ఆధారం. విద్యతోనే వినయం, విజ్ఞానం, విలువలు, ఆలోచన, అవగాహన వస్తాయి. అందుకే మన పూర్వజులు విద్య లేనివాడు వింత పశువు అని, విద్య యొసంగు వినయము అని అన్నారు. కానీ నేటి విద్య మార్కులు, ర్యాంకులు, డబ్బు, పోటీ అనే నాలుగు గోడల మధ్య బంధించబడింది. ఫలితంగా విద్యార్థులు పుస్తకాలతో భారం మోసే యంత్రాలుగా మారుతున్నారు. ప్రభుత్వం తన బాధ్యతను మరిచి విద్యను మార్కెట్లో అమ్మే వస్తువుగా మారనిస్తే, సమాజం లోకాన్ని కోల్పోతుంది. పాఠశాలలు కేవలం వ్యాపార కేంద్రాలుగా మారితే భావి భారత పౌరులు జ్ఞానం కోల్పోయిన తరంగా తయారవుతారు. కాబట్టి ప్రభుత్వాలు పాఠశాలలను పునరుద్ధరించాలి, ఉపాధ్యాయులను శిక్షణతో తయారు చేయాలి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. ప్రైవేట్ విద్యా వ్యాపారాలపై కఠిన నియంత్రణలు అమలు చేయాలి. చివరగా, విద్యను వ్యాపారం చేయకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మేధావులు, నాయకులు, ప్రజలు ఒక్క క్షణం ఆలోచించాలి. విద్య హక్కును కాపాడకపోతే ఈ తరం భవిష్యత్తు చీకటిలో మునిగిపోతుంది. చదువు కొందాం రండి అన్న నినాదం కేవలం మాటలలో కాకుండా వాస్తవంలో సార్థకం కావాలంటే విద్యను హక్కుగా, అందరికీ అందుబాటులో ఉంచే విధానాలను అమలు చేయాలి.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి

## జిల్లాలో డి.జేలు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంలపై పూర్తి స్థాయిలో నిషేధం

### జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

రాజన్న సిరిసిల్ల
ఆగష్టు 21 ( ప్రజాజ్యోతి):

నేరసమావేశం జిల్లా ఎస్పీ కార్యాలయం లో పోలీస్ అధికారుల సమావేశం ఏర్పాటు చేశారు ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతు జిల్లాలో పోలీస్ స్టేషన్ల యొక్క పనితీరును,కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న కాలంలో దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు.పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.డిఎస్పి లు,సి.ఐ లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచు సందర్శిస్తూ నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారులపై ధర్నాల పేరుతో ప్రజారవాణాకు,సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగిస్తే కేసులు నమోదు చేయాలన్నారు.గ్రామాల్లో, పట్టణాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,పెట్రోలింగ్ చేసే సమయంలో,అనుమానిత వ్యక్తులను,పాత నేరస్తులను,రౌడి షీటర్స్ ని తనిఖీ చేయాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు.



అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, %ణా% రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. సెప్టెంబర్ 13 న జరిగే జాతీయ మెగా లోక్ ఆధాలత్ ని ప్రజలు సద్వినియోగం చేసుకునేల అవగాహన కల్పించాలని,గుర్తించిన పెండింగ్ కేసులల్లో అన్ని పరిష్కరం అయ్యే విధంగా ప్రతి అధికారి కృషి చేయలని సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్.ఐ లు,ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని,ఈవిషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. విగ్రహాల ప్రతిష్టపన నుండి నిమార్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు.మండలాల వారిగా నిమార్జనం జరిగే ప్రదేశాలను గుర్తించి భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. గణేష్ మండపాల వద్ద, శోభాయాత్రలో డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు గణేష్ మండపాల వద్ద,శోభాయాత్రలో నిబంధనలు విరుద్ధంగా డి.జే లు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంల పై పూర్తి స్థాయిలో నిషేధం ఉందని,నిబంధనలు విరుద్ధంగా ఏర్పాటు చేస్తే డి.జే యజమానులతో పాటు మండపాల నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.అవసరం మేరకు చిన్న స్పీకర్లు పోలీస్ వారి అనుమతితో ఏర్పాటు చేసుకోలన్నారు.ఈసమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు,ఆర్.ఐలు,ఎస్.ఐ కు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములపై అక్రమ బోర్లు

## ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణకు అడ్డు అదుపు లేకుండా పోయింది.

## భారతీయ న్యాయ సంహిత ప్రకారం అధికారుల బాధ్యత, చర్యలు అవసరం

జగిత్యాల టౌన్,ఆగస్టు 21, (ప్రజాజ్యోతి)

తెలంగాణలో ప్రభుత్వ భూముల అక్రమ ఆక్రమణలు పెద్ద సమస్యగా మారుతున్నాయి. కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఒక బార్ అండ్ రెస్టారెంట్ వారు తమ ఇష్టానుసారంగా రెండు బోర్లు ఏర్పాటు చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది.భారతీయ న్యాయ సంహిత ప్రకారం,ఈ పరిస్థితులు ప్రజా ఆరోగ్యం, భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు విరుద్ధంగా ఉంటాయి, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

౹భారతీయ న్యాయ సంహిత ప్రకారం చట్టాలు సెక్షన్లు



1. బిఎన్ఎస్ సెక్షన్ 15 %-% ప్రభుత్వ భూముల ఆక్రమణ నిషేధం

ఈ సెక్షన్ ప్రకారం, ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించడం నేరం.

ఆక్రమణదారుడు భూమిని విడదీయకపోతే, సంబంధిత న్యాయసాధనాలు వెంటనే ప్రారంభించాలి.

2. బిఎన్ఎస్ సెక్షన్ 22 %-% అధికారుల నిర్లక్ష్యం

అక్రమ ఆక్రమణలను నివారించడంలో అధికారుల విఫలమవడం, వారిని కఠినంగా బాధ్యులు చేస్తుంది.ఈ సెక్షన్ ప్రకారం, అక్రమ ఆక్రమణలు కొనసాగితే సంబంధిత



అధికారులపై శిక్షలు విధించవచ్చు.

3 బిఎన్ఎస్ సెక్షన్ 31 %-% జరిమానా మరియు కఠిన చర్యలు

అక్రమ ఆక్రమణలపై 10,000 వరకు జరిమానా, లేదా 6 నెలల వరకు జైలు శిక్ష, లేదా రెండూ వర్తిస్తాయి.ప్రభుత్వ భూమిని పునరుద్ధరించడం కోసం ప్రత్యేక దళాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి.

౹అధికారుల బాధ్యత

సమగ్ర సర్వేలు: ప్రభుత్వ భూములపై నిరంతర పరిశీలన, అక్రమ ఆక్రమణలను గుర్తించడం.

తక్షణ చర్యలు: ఆక్రమణ దారులపై బిఎన్ఎస్ సెక్షన్ 15, 31 ప్రకారం చర్యలు తీసుకోవడం.

ప్రజల చైతన్యం: స్థానిక ప్రజలకు ప్రభుత్వ భూములను కాపాడటం, అక్రమ ఆక్రమణలను నివారించడం గురించి అవగాహన.

న్యాయపరమైన చర్యలు: అధికారుల నిర్లక్ష్యం ఉంటే, బిఎన్ఎస్ సెక్షన్ 22 ప్రకారం బాధ్యత విధించడం.

ప్రతిరోజూ పరిశీలన: మున్సిపల్ రెవెన్యూ శాఖలు సమన్వయంతో స్థలాలను పరిశీలించడం.

అక్రమ ఆక్రమణ తొలగింపు: బోర్లు, నిర్మాణాలు లేదా ఇతర ఆక్రమణలను వెంటనే తొలగించడం.

ప్రజల అవగాహన: ప్రభుత్వ భూముల అక్రమ ఆక్రమణకు ఎప్పుడూ 'కాదు' అని చెబుతూ అవగాహన కల్పించడం.

# ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

## గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

## అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,
(ప్రజా జ్యోతి), ఆగస్టు 21:

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్



లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం మత పెద్దలు, వివిధ మండప నిర్వాహకులు అభ్యర్థనలను, సందేహాలు, తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ముందుగా వినాయక విగ్రహాల ప్రతిష్టపనకు ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి. మండపల వద్ద నాణ్యమైన ఎలక్ట్రికల్ వైర్స్ ను వాడాలని సూచించారు.అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పక్కాగా అమలు చేయాలి. మండపల వద్ద సరైన పార్కింగ్ సదుపాయని ఏర్పాటు చేసుకోవాలి. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వినాయక మండపల ఏర్పాటు చేయకూడదు అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో మండపల నుండి బయటికి వెళ్లే మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలి.అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్, డిజేల వినియోగం పూర్తిగా నిషేధించాలి.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. వాలంటీర్లను నియమించి, వారిని పోలీసులతో సమన్వయం కలిగి



ఉండేలా చూడాలి. వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమబద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలి.భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు .పోలీసులూ, నిర్వాహకులూ పరస్పర సహకారంతో కలిసి పని చేయాలి.ఉత్సవాల సమయంలో ఎటువంటి మత సంబంధ విభేదాలు రాకుండా సోదరా భావంతో అన్ని పండగలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ వారికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమం ఎస్ఐ రమేష్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ ఎమ్మెల్యే రాగమయి

### 28మందికి 10 లక్షల చెక్కుల పంపిణీ.

సత్తుపల్లి ఆగస్టు21(ప్రజా జ్యోతి).
నిరుపేదలకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని,సత్తుపల్లి శాసన



సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం పట్టణానికి చెందిన 28 మందికి 9.88 లక్షల రూపాయల చెక్కులను స్థానిక క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలు అయి ఉండి, కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న వారికి చేయూతగా సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామని, ఇవి వారికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని, నిరుపేదల అభివృద్ధి కోరుకునేది కాంగ్రెస్ పార్టీనే అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా,విరివాడ నాగభూషణం, దూదిపాళ్ల రాంబాబు,తోట సుజలా రాణి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కుమారి, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,టోపీ శ్రీను,వలి, గఫార్, కొప్పుల నరేందర్ రెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## ప్రారంభోత్సవాలు కు విచ్చేయుచున్న మంత్రులు, ఎమ్మెల్యేల, ప్రోగ్రాం జయప్రదం చేయండి :దాసరి

సత్తుపల్లి ఆగస్టు21(ప్రజా జ్యోతి).
మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన వైఎస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ విశ్వేశ్వర స్వామి సమేత విజయకనక దుర్గాదేవి మండపము, దేవాలయము ఆర్చ్, గంగారం గ్రామం బొడ్రాయి, చాకలి ఐలమ్మ భవనం, గంగారం యాదవ కమిటీ కమ్యూనిటీ హాలు, షాలేము ప్రార్థన మందిరము, గ్రామంలో సిసి కెమెరాల నిర్మాణము, డివైడర్ గ్రీనరీ



తదితర పనులు పూర్తి అగుట వలన, ప్రారంభించుటకు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీరామ సహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్, అశ్వరావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘులు వీటిని ప్రారంభించుటకు శుక్రవారం ఉదయం 10 గంటలకు గంగారం గ్రామానికి వచ్చుచున్నారు కాబట్టి గంగారం, చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు, కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను ఖమ్మం



పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గురువారం కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, సురేష్ షెట్కర్ లతో కలిసి ప్రధానమంత్రి కృషి సించాయి యోజన పీఎంకే ఎస్ వై కింద అన్ని జిల్లాలకు ప్రాజెక్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటిపారుదల, సంరక్షణ చర్యలు చేపట్టాలని, స్థిరమైన గ్రామీణాభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.

## చేతన మీసేవ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

భద్రాచలం,ఆగస్ట్ 21,ప్రజాజ్యోతి :
ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో బాధపడుతున్న భద్రాచలం పట్టణానికి చెందిన హిందీ పండిట్ ఏ.వి. రావుకు చేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ బియ్యాన్ని అందజేసి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.పండిట్ ఏ.వి. రావు ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న రంజిత్ నాయక్, అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, కాంగ్రెస్ నాయకుడు బొల్లినేని ధర్మారావుల చేతుల మీదుగా 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా క్లాసిక్ షరీఫ్, ధర్మారావు మాట్లాడుతూ.. హిందీ పండిట్ ఏ.వి. రావు గతంలో పట్టణంలో ఉచితంగా హిందీ, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారని గుర్తు చేశారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, సిబ్బంది విజయ్, ప్రేమ్ పాల్గొన్నారు.



# సత్తుపల్లి చరిత్ర తిరగరాసిన ఎమ్మెల్యే రాగమయి

### ఇంటి ముందుకే ప్రజా పాలన సమస్యలు అక్కడకక్కడే పరిష్కారం: మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే.

సత్తుపల్లి ఆగస్టు21(ప్రజా జ్యోతి).
ఆమె ఒక వైద్యురాలు రాజకీయం అనుభవం కూడా లేదు, ప్రజలకు సేవలు చేయటమే ఆ కుటుంబం లక్ష్యం, అదే



ధోరణిలో కొన్ని సంవత్సరాల నుంచి ప్రజాసేవలో కొనియాడుతున్న మట్టా కుటుంబం. కనీసం రాజకీయ అనుభవం లేకుండా,ఒక వార్డ్ మెంబర్ గా కూడా నిలబడకుండా ఏకంగా అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి, అత్యధిక మెజారిటీతో గెలిచిన సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నిండా రెండేళ్లు కూడా పూర్తి కాకముందే ప్రజల్లో మెరుగైన సుస్థిరతను సంపాదించుకున్న, మహానుభావురాలుగా పేరొందినారు. ప్రజలకు ఎలా సేవ చేయాలి,వారికి అండగా ఎలా ఉండాలి, నిత్యం ప్రజలతో ఉంటూ, అసెంబ్లీ చూసుకుంటూ, మంత్రులను కలుస్తూ, నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి చేయాల ఆలోచన తప్ప మరేమీలేని,మకుటం లేని మహారాణిలా నియోజకవర్గాన్ని పాలిస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని మార్నింగ్ వాక్ ఏర్పాటు చేసుకొని,ఆ టైం లోనైతేనే ప్రతి ఒక్కరు ఇంటి దగ్గర ఉంటారని, ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో 8,9 వార్డులలో గురువారం పర్యటించారు. ఇంటి ముందుకే వెళ్లి పేరు పెట్టి పిలిచి ఏమైనా సమస్య ఉందా,ఫ్రీ కరెంటు వస్తుందా, మిమ్మల్ని ఎవరైనా ఇబ్బంది పెడుతున్నారా,ఇంక మీకు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఏమేమి కావాలి,ఇంటింటికి తిరుగుతూ మాట్లాడుతూ ఉంటే ఆ వార్డు మొత్తం పండగ వాతావరణాన్ని నెలకొన్నది. గల్లీ,గల్లీ తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగిపోతూ ఉండటంతో వార్డు ప్రజల ఫిదా అవుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పరిశుభ్రత ప్రజలకు కావలసిన అవసరాలను అధికారుల సమస్యలోనే పరిష్కరిస్తున్నానని, ప్రజా సంక్షేమమే నా లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ, సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు అండదండలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతున్నానని,ప్రజలకు కూడా మెరుగైన ఇంకా సేవలు అందిస్తానని అన్నారు. పార్టీలతో,కుల మతాలతో సంబంధం లేదు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం అని తెలిపారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, చల్ల గుండ్ల నరసింహారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,నీరుడు రాజేష్, గఫార్,చారి అంగోతు రామారావు, తోట సుజలా రాణి దూదిపాళ్ల రాంబాబు, అజయ్,వార్డు ప్రజలు,అభిమానులు ఉన్నారు.

# మైనర్ పిల్లలతో ఎటువంటి అనుమతులు లేకుండా ర్యాలీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక పాలస్తీ నాకు అనుకూలంగా కొన్ని ప్రైవేటు స్కూళ్లు మైనర్ పిల్లలతో ఎటువంటి అనుమతులు లేకుండా ర్యాలీలు నిర్వహించడమే కాకుండా భారత ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా మైనర్ పిల్లలతో నినాదాలు ఇప్పించడం,కొందరు భారత ప్రధానమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రసంగించడంపై,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి ఫిర్యాదు చేసిన బిజెపి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు భూపాలపల్లి జయశంకర్ జిల్లా బిజెపి ఇన్చార్జ్ గల్లా సత్యనారాయణ, ఈ విషయంపై 13.08.2025 గల్లా సత్యనారాయణ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో స్పందించిన కేంద్ర హోం శాఖ వెంటనే దీనిపైన విచారణకు ఆదేశిస్తూ దానికి సంబంధించిన ప్రతులను గల్లా సత్యనారాయణ కు పంపటం



జరిగింది.ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మంలో ఉన్నటువంటి కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వారి యొక్క ఆలోచన విధానాలను పసి పిల్లలపై రుద్దే విధంగా ప్రయత్నించటం అత్యంత బాధాకరమని, మైనర్ బాల బాలికలను వెంటపెట్టుకొని మండుటెండలో ఖమ్మం నగరంలో ర్యాలీ పేరుతో పాలస్తీ నాకు అనుకూలంగా నినాదాలు ఇప్పిస్తూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కి వ్యతిరేకంగా నినాదాలు చేపిస్తూ భారత ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా మాట్లాడుతూ పసిపిల్లలతోటి పాలిస్తే నాకు జై అనిపించటం దేనికి సంకేతం అని అన్నారు,పాలస్తీనా దేశంలో గాజా పట్టణం పైన ఇజ్రాయిల్ దేశం దాడి చేస్తుందని దానికి ప్రధాన కారణం నడిపిస్తుంది అమాస్ పేరుతో ఉన్నటువంటి తీవ్రవాద సంస్థని అటువంటి తీవ్రవాద సంస్థలకు అనుకూలంగా భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా ఖమ్మం పట్టణంలో ర్యాలీ తీయడం చూస్తా ఉంటే అనేక అనుమానాలకు తావిస్తూ ఉందని దీనిపైన కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాల్సినటువంటి అవసరం ఉందని, ఈ ర్యాలీలో ఎప్పుడూ కనపడనటువంటి కొందరు కొత్త వ్యక్తులు గాజాకు అనుకూలంగా పాలస్తీ నాకు అనుకూలంగా భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇప్పించటం చూస్తుంటే దీనిపైన దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉన్నదని, అందుకే కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు, ఎన్ సి సి యూనిఫామ్ వేసుకొని రావాలని కొన్ని పాఠశాలలు విద్యార్థులకు ఆదేశాలు జారీ చేసి ఎన్ సి సి డ్రెస్ తో ర్యాలీలో పాల్గొనే విధంగా విద్యార్థులను వేధించటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు, కొన్ని పాఠశాలల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అప్రమత్తతతో వ్యవహరించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు, దీనిపై దర్యాప్తుకు ఆదేశించిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు

భద్రాచలం,ఆగష్టు 21,ప్రజాజ్యోతి :
గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో గోదావరి పరివాహక ప్రాంతాలను గురువారం భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు సందర్శించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ప్రజలు అధికారులకు సహకరించి వారి సూచనలు, సలహాలు పాటించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అత్యవసర సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా వరద ఉధృతిపై ఎప్పటికప్పుడు అప్రమత్తమై, అన్ని శాఖల అధికార యంత్రాంగం ప్రజల కోసం



పనిచేస్తుందని, ప్రజలు అధైర్యపడవద్దని ఆయన పేర్కొన్నారు.కాలువలు, వాగులు దాటవద్దని, బ్రిడ్జిలపై ఇష్టానుసారం సెల్ఫీలు దిగడం, దగ్గరగా వీడియోలు తీసే ప్రయత్నం చేయడం వంటివి చేయవద్దని తాసిల్దార్ హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాటికి దూరంగా ఉండాలని ప్రజలను కోరారు. పట్టణ ప్రజల అవసరాల నిమిత్తం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఆదేశాల మేరకు తమ కార్యాలయం సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి పనిచేస్తుందని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తెలిపారు.

# కిష్టారంపాడులో వైద్య శిబిరం

చర్ల, ఆగష్టు 21:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలంలో గురువారం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కిష్టారంపాడు గ్రామంలో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో జ్వరం ఇద్దరికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు చెయ్యడం జరిగింది. రక్తపరీక్షలో మలేరియా లేదు అని రావటంతో వారికి మాములు జ్వరం అని గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో సాధారణ వ్యాధులకు కూడా మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ జ్వరాలు వస్తే అశ్రద్ధ చెయ్యకుండా పీ హెచ్ సి కి రాగలరు అని పీ హెచ్ సి లో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని చెప్పడం జరిగింది.సురక్షితమైన సుఖప్రసవం కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తప్పకుండా



రావాలి అని చెప్పడం జరిగింది. చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలు అందరికి తప్పకుండా వేయించగలరు అని చెప్పడం జరిగింది. అలాగే వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలని దోమ తెరలను వినియోగించుకోవలని ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో డాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్,బాబురావు హెచ్ ఈ ఓ, సుబ్బారావు హెల్త్ అసిస్టెంట్, వేణు హెల్త్ అసిస్టెంట్, తదితరులు పాల్గోనడం జరిగింది .

# సింగరేణి ప్రైవేటీకరణ ఆపాలని తీర్మానం

ఇల్లందు, ఆగస్ట్ 21, ప్రజాజ్యోతి:
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు గాజుల రామారాం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో మహారాజ



గార్డెన్స్ నందు జరుగుతునందున గురువారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధనపు




ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య సింగరేణి ప్రైవేటీకరణ ఆపాలని, పలు అంశాలపై తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు సోంత ఇంటి పథకం, పేర్క్ పై ఇంకంటాక్స్ రీఅంబర్స్మెంట్, కంపెనీ లాభాల వాట 35 శాతం వాటా చెల్లించాలని, సింగరేణి వ్యాప్తంగా నూతన ఉపరితల గనులు బొగ్గు తీసే పనులు ప్రైవేటు వారికి ఇవ్వకుండా సింగరేణి ద్వారా పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇల్లందు జెకె ఓసి నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, 200 గజాల ఇంటి నిర్మాణ స్థలం ఇవ్వాలని, సి 5 బొగ్గు తీసె టెండర్ రద్దు చేసి, సింగరేణి నిర్వహించాలని, కోయగూడెం ఓసి పిట్-3 సింగరేణి నిర్వహించాలని కోరారు. ఈ మహసభలలో కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బందం నాగయ్య, జిల్లా సమితి సభ్యుడు, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, నాయకులు బొల్లి కొమరయ్య, గుగులోత్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో రూ.43 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీని గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు.మాజీ ఎమ్మెల్సీ



బాలస్వామి లక్ష్మీనారాయణ హాజరై కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఇతర నేతలతో కలిసి వివిధ నియోజకవర్గాల చెందిన 120 మందికి రూ.43 లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని మాట్లాడుతూ ఎంపీ ప్రత్యేక శ్రద్ధ చూపి వేగంగా చెక్కులు మంజూరు చేయించి ప్రైవేట్,కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన వారంతా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొణిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, కాంగ్రెస్ రఘునాథపాలెం మండలాధ్యక్షులు భూక్య బాలాజీ, కార్పొరేటర్ మిక్కిలినేని నరేంద్ర, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ,నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి,మల్లెల నాగేశ్వరరావు, కన్నెబోయిన సీతారామయ్య,షేక్.మజీద్,గౌస్,ఉమర్, కాంపాటి వెంకన్న, మేడ వెంకట్రావు, ఏనుగు మహేష్,ఎయిర్టెల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ శాఖ అడిషనల్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే

ఇల్లందు, ఆగస్ట్ 21, ప్రజాజ్యోతి:
మార్కెటింగ్ శాఖ అడిషనల్ సెక్రెటరి జి. లక్ష్మిని హైదరాబాద్ బిఆర్కె భవన్ లో గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం



అందజేశారు. టేకులపల్లి కోనుగోలు కేంద్రంలో వసతులు కల్పన, నూతన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, కొండాయిగూడెం సొసైటి చైర్మెన్ ధనియాకుల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా అక్రమ రవాణాను అరికట్టేందుకు కృష్ణ బార్డర్లో చెక్పోస్ట్ ఏర్పాటు

### కృష్ణ బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద ఎస్ ఎం నవీద్ తనిఖీలు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణా మండలంలోని



కర్ణాటక సరిహద్దులో నారాయణపేట జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు యూరియా అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని యూరియా అక్రమ రవాణా పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ ఎస్ ఎం నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్ ఎం నవీద్ మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా యంఎఓ, కృష్ణ మండలం తాసిల్దార్ లతో కలిసి కృష్ణ చెక్పోస్ట్ ను తనిఖీ చేయడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు.

## పారిశుద్ధ్య పనుల కోసం స్థానిక సంస్థలకు తక్షణమే నిధులు మంజూరు చేయాలి

### -సీపీఐ(యం.యల్.)మాస్ లైన్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** పారిశుద్ధ్య పనుల కోసం స్థానిక సంస్థలకు తక్షణమే నిధులు మంజూరు చేసి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సిపిఐ(ఎంఎల్)



మాస్ లైన్ జిల్లా నాయకులు ఎస్ కిరణ్ అన్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని సీపీఐ(యం.యల్.)మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మఖ్తల్ ఎంపీడీవోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణాలు మరియు గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు అత్యంత అధ్వాన్నంగా ఉన్నాయి. ప్రభుత్వ నిధులు అందక పోవడంతో స్థానిక సంస్థలు మురికి కాలువలను శుభ్రం చేయలేకపోతున్నాయి.దీని ఫలితంగా మురికి కాలువలు దుర్వాసనతో నిండిపోయి దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ అపరిశుభ్ర వాతావరణం,దోమల బెడద వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని చోట్ల ఈ వ్యాధుల కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఈ తీవ్రమైన సమస్యపట్ల అధికారులు,ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోంది.కావున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు పారిశుద్ధ్య పనుల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను దామరగిద్ద మండల ఎంపీడీవోకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు భగవంతు, జి వెంకట్ రెడ్డి , కొలిమి రాములు, కళ్యాణం రాజు , అయ్యప్ప , లక్ష్మణ్, నరసింహ, రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### నిరుపేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి: జూపల్లి రాజేశ్వర్ రావు

**తంగళ్ళపల్లి ఆగస్టు 21 :(ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ గ్రామంలో అర్హులకు నూతన రేషన్ కార్డులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా



నాయకులు మాట్లాడుతూ దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. జిల్లాలో నిరుపేదలందరికీ ఆహార భద్రత కల్పించి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతున్నాయన్నారు, గత బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని, రేషన్ కార్డు లు లేక ప్రజలు చాలా ప్రభుత్వ పథకాలు కోల్పోయాయన్నారు నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి వారికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సాయి,సీనియర్ నేత పొన్నం లక్ష్మణ్ గౌడ్, జూపల్లి రాజేశ్వర్ రావు,నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**గద్వాల ఆగస్టు21(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రాబోయే గణేష్ ఉత్సవాలను జిల్లాలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.అందులో భాగంగా గత నెలలో జిల్లా లో పోలీస్ స్టేషన్ ల వారీగా నమోదు అయిన కేసుల వివరాలు,ఆయా కేసులలో అధికారులు చెందించిన పురోగతి నీ పరిశీలించారు.నేర సమీక్షా లో భాగంగా రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని,జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ,గణేష్ ఉత్సవాలను ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని,ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.నిమజ్జనం జరిగే







ప్రాంతాలను ముందుగానే గుర్తించి,భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు.ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని మండల స్థాయిలో,జిల్లా స్థాయిలో శాంతి కమిటీలతో సమావేశాలు నిర్వహించాలన్నారు.అనంతరం పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి,వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. గంజాయి రవాణా,అక్రమ ఇసుక రవాణా,పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా,పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ప్రభుత్వ అనుమతి తో ఇందిరమ్మ గృహ పథకానికి వచ్చే ఇసుక రవాణా కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.గంజాయి,ఇతర మాదాక ద్రావ్యాల నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు,కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామ లలో చిన్న చిన్న గొడవలు అయినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకోవడం ద్వారా వాటి పలితంగా జరిగే పెద్ద నేరాలను జరుగకుండా ఆపగలగవచ్చు అని అన్నారు.పోలీస్ స్టేషన్ ల పరిధిలో బీట్ సిస్టం ను మరింత మెరుగుపరచాలని,లాక్ వేయబడిన ఇండ్లను ముందగా గుర్తించి నైట్ బీట్ లో అలాంటి ఇండ్ల పై దృష్టి పెట్టి ప్రాపర్టీ నేరాలు జరుగకుండా చూడాలని అన్నారు.నమోదు అయినా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు.షీ టీం ద్వారా ఈవ్ టీజింగ్ వంటివి జరుగకుండా అరికట్టాలని అన్నారు.సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై మరింత అవగాహన పెంచాలని,సైబర్ వారియర్స్ కు రోజు తగిన సూచనలు ఇస్తూ సైబర్ బాధితులకు హోల్డ్ చేసిన అమౌంట్ రి ఫండ్ అయ్యేలా చూడాలని అన్నారు.ఆయా కేసులలో పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని,యుఐ కేసులను తగించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించి,తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఎస్పీ వై.మొగిలయ్య,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,అలంపూర్, గద్వాల్ సీఐ లు రవి బాబు,టంగటూరి శ్రీను,జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ,డీసీ అర్బీ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

### చోద్యం చూస్తున్న అధికారులు: సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్

**మిర్యాలగూడరూరల్, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ నియోజకవర్గం లో ఎరువుల కొరత రోజు రోజుకు తీవ్రమవుతోందని, అవసరమైన యూరియా అందకపోవడంతో రైతన్న పరిస్థితి అగమ్యగోచరంగా తయారై యూరియా కోసం రోజంతా లైన్లో నిలబడాల్సిన దుస్థితి వచ్చిందని సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ ఆరోపించారు. గురువారం మిర్యాలగూడ మండలం అన్నారం పిఏసిఎస్ గోడౌన్ వద్ద రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు.ఇదిముమ్మాటికి పాలకుల వైఫల్యమని కేంద్ర,రాష్ట్ర పాలకులు ఒకరిపై ఒకరు నెపం మోపుతూ కాలయాపన చేస్తూ రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోడీ విధానాల వల్ల ఎరువులపై రైతులకిచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్రం బడ్జెట్లో నిధులను దిగ్గోసిందని, పైగా తన దుర్మార్గం నుంచి రైతుల దృష్టి మళ్లించేందుకు పర్యావరణం, ప్రజల ఆరోగ్యం అనే సుభాషితాలను వల్లిస్తుందంటూ ఏద్దేవా చేశారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాలకు ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో రాష్ట్రానికి దాదాపు 9.80 లక్షల టన్నుల యూరియా అవసరముండగా 5.32 లక్షల



టన్నులే సరఫరా చేసిందని అంటే దాదాపు సగానికి సగం కొరత రైతులను వెంటాడుతొందని దాని ఫలితం ఈ రోజు రైతాంగం పడుతున్న కష్టాలే అని అన్నారు. ఈ యేడు ముందస్తు రుతుపవనాల రాకతో రైతులు ఎంతగానో సంతోషద్దారని ముందుగానే ఖరీఫ్కు మొగ్గుచూపారు. అయితే పంటలేసి రెండు నెలలు కావస్తున్నా ఎరువుల సరఫరాలో కేంద్రం మీనమేషాలు లెక్కిస్తోందన్నారు.ఏ విషయంలోనైనా సరే నష్టం జరిగితే ఊరుకోం, ప్రశ్నిస్తాం, నిలదీస్తాం' అని చెప్పిన బీఆర్ఎస్ కూడా కేంద్రంపై నోరు మెదపడం లేదని, అధికారంలో లేమనే ధోరణిలో ప్రతిపక్షం, కేంద్రంతో సంప్రదింపులకు ఒకేగానీ సమరానికి నై అంటున్న అధికారపక్షం, మధ్యలో నష్టపోతున్నది మాత్రం పేద రైతాంగమన్నారు. ఢిల్లీలో విన్నపాలు, వినతిపత్రాలతో సరిపెట్టిన రాష్ట్ర సర్కార్ స్పష్టమైన కార్యాచరణకు దిగకపోవడం కూడా రైతులకు పరోక్షంగా నష్టం చేయడం లాంటిదని రాజకీయ పార్టీల విధానాన్ని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిల్లుట్లసైదులు,రామకృష్ణ, గోవిందరెడ్డి,సైదమ్మ, వెంకన్న, వెంకటేశ్వర్లు, రమేష్, కృష్ణయ్య, శ్రీనివాస్, నాగేశ్వరావు, ఆశీర్వాదం,తదితరులు పాల్గొన్నారు.

## భారత్లో పెట్టుబడులు పెట్టండి



మొదటిపేజీ తరువాయి..


డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు. ప్రపంచ ఇంధన మార్కెట్ను స్థిరీకరించేందుకు రష్యా నుంచి చమురు కొనుగోలు సహా ఆయా చర్యలు తీసుకోవాలని కొన్నేళ్లుగా అమెరికా చెబుతోంది. మేం అగ్రరాజ్యం నుంచి కూడా చమురు కొనుగోలు చేస్తున్నాం. ఆ పరిమాణం కూడా పెరిగిందని జైశంకర్ తెలిపారు.ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న జైశంకర్.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్, ఫస్ట్ డిప్యూటీ– ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్ తదితరులతో భేటీ– అయ్యారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇరుదేశాలు నూతన మార్గాలు అన్వేషించి ముందుకుసాగాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా భారత్లోని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ఆయన.. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరచుకోవాలని పిలుపునిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపాలని అమెరికా ఒత్తిడి తెస్తున్న వేళ ఈ కీలక పర్యటన చేపట్టిన జైశంకర్.. ఇరుదేశాలు సృజనాత్మకంగా ముందుకు సాగాలన్నారు.రష్యా నుంచి పెద్దఎత్తున చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్పై సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రష్యా నుంచి చమురు కొనుగోళ్ల వ్యవహారంలో అగ్రరాజ్యం చేస్తున్న వాదనలపై విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఇంధన మార్కెట్ను స్థిరీకరించేందుకు రష్యా నుంచి చమురు కొనుగోలు సహా అన్ని చర్యలు తీసుకోవాలని అమెరికా కొన్నేళ్లుగా చెబుతున్నట్లు– గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో అగ్రరాజ్యం వాదనల వెనుక ఉన్న లాజిక్ విషయంలో గందరగోళంగా ఉన్నట్లు– చెప్పారు.రష్యా చమురును భారీగా కొనుగోలు చేస్తున్న దేశం భారత్ కాదు. చైనా ఆ పని చేస్తోంది. అదేవిధంగా ఎల్ఎన్జీని కూడా మేం ఎక్కువగా కొనుగోలు చేయడం లేదు. ఐరోపా సమాఖ్య పెద్దమొత్తంలో దిగుమతి చేసుకుంటోంది. 2022 తర్వాత రష్యాతో అత్యధిక వాణిజ్య వృద్ధి నమోదైన దేశం కూడా భారత్ కాదు. కొన్ని దక్షిణ దేశాలు ఈ జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు.

## జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు


మొదటిపేజీ తరువాయి..


30 వేల జీతాలుండే జర్నలిస్టుల్ని రూ.2.5 లక్షలు (జీతాలు, అలవెన్సులు) పొందే ఎంపిలు, ఎంఎల్ఎలులు, ఐఎఎస్లతో సమానంగా చూస్తున్నారని వాదించారు. జర్నలిస్టులది ప్రత్యేక తరగతి అని, ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పనిచేస్తారని కోర్టుకు విన్నవించారు.అయినా ధర్మాసనం పట్టించుకోలేదు.



## పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా


మొదటిపేజీ తరువాయి..


స్పష్టం చేయడంతో ఉభయ సభలు దాదాపుగా ప్రతి రోజు వాయిదా పడుతూ వచ్చాయి. సభ్యుల నినాదాలు, పరస్పర ఆరోపణల నడుమ చివరికి వాకౌట్ల మధ్యనే ప్రభుత్వం 14 బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో 12 బిల్లులకు ఆమోదం దక్కింది. అత్యంత కీలమైన బిల్లులు కూడా ఆమోదం పొందాయి. దేశంలో ఆన్లైన్ గేమ్స్, సంబంధిత యాప్స్పై నిషేధ బిల్లు , సముద్ర జలాల రవాణా సంబంధిత బిల్లు ఆమోదం పొందాయి. రెండు సభలలోనూ సర్ ఎటు–వంటి చర్చకు వీలులేకుండా అజెండాలకు అడ్డం పడింది. గురువారం చివరి రోజున ఉదయం 11 గంటలకు ముందుగా లోక్సభ ఓ సారి సర్ అంశంపైనే వాయిదా పడింది. తరువాత 12 గంటకు కూడా ఇదే పరిస్థితి సాగింది. మధ్యాహ్నం తరువాత స్పీకర్ ఓం బిర్లా



లాంఛనపూర్వకంగా ఈ సెషన్ ముగింపు ప్రసంగం చేసి తరువాత సభ నిరవధిక వాయిదా విషయాన్ని ప్రకటించారు. ఇక ఎగువసభ రాజ్యసభ కూడా చివరి రోజున కూడా సర్ వివాదంపై గందరగోళం నడుమ నిరవధికంగా వాయిదా పడింది. సభలో అంతకు ముందు గందరగోళం నడుమ ఎటు–వంటి చర్చ లేకుండానే ఆన్లైన్ గేమ్స్ నిషేధం బిల్లు ఆమోదం పొందింది. పలు కీలక విషయాలపై చర్చకు వీల్లేకుండా పోయిందని ఇది బాధాకరం అని రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సభ ఈ విధంగా సాగినందుకు బాధపడుతూ నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు– తెలిపారు. అయితే విపక్షాల తీరును స్పీకర్ ఓంబిర్లా తప్పు పట్టారు. చర్చలకు అవకాశం లేకుండా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు

## నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన


మొదటిపేజీ తరువాయి..


అమ్రిత్ భారత్ ఎక్స్ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ –ట్రైన్ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా – సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్కి డైరెక్ట్ కనెక్టివిటీ– ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు– బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్నందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

## మేడారంలో 40కోట్లతో స్మృతివనం


మొదటిపేజీ తరువాయి..


వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్లు- మంత్రి ధనసరి అనసూయ వెల్లడించారు. 13 వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు-ందని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ను విస్తరించి డివైడర్లు ఏర్పాటు- చేస్తున్నట్టు- చెప్పారు. దీనితో పాటు- అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు- తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు- కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు- కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ- సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పనులను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచాయితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు- తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు- వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.

## ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం


మొదటిపేజీ తరువాయి..




మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నేషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాలను సైతం పరిగణనలోకి తీసుకోనున్నట్టు- ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజీల్లో విద్యార్థులకు ప్లేస్ మెంట్స్ ఎలా ఉన్నాయి అనే అంశాలపైనా దృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను సైతం పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధరించనున్నట్టు- ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.


Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967